విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
29-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 117

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## జలాంతర్గామిలో ముర్ము విహారం

2 గంటల పాటు గడిపిన రాష్ట్రపతి

నేవీ చీఫ్‌తో కలిసి సాగర విహారం

అద్భుత అనుభవమంటూ వ్యాఖ్య



## జంతుబలి సంస్కృతి ప్రారంభించింది టీడీపీ నేతలే

- జగన్ ఫ్లెక్సీల వద్ద జంతుబలులు
- వైసీపీ కార్యకర్తలను అరెస్ట్ చేసిన పోలీసులు
- తీవ్రంగా స్పందించిన పేర్ని నాని
- గతంలో బాలయ్య సినిమాలు, బాబు పుట్టినరోజుకు ఇలా చేయలేదా అని ప్రశ్న



2లో

# అయోధ్య బాలరాముడ్ని దర్శించుకున్న సీఎం చంద్రబాబు....

## అయోధ్య రామజన్మభూమిని సందర్శించిన సీఎం

- బాలరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ముఖ్యమంత్రి
- ఇదొక ప్రశాంతమైన, ఆధ్యాత్మిక అనుభూతి అన్న చంద్రబాబు
- ఆలయ నిర్మాణ విశేషాలను అడిగి తెలుసుకున్న సీఎం
- ప్రజల ఆకాంక్ష మేరకు జిల్లా పేరు కొనసాగింపు
- స్వరూపంలో భారీ మార్పు
- రాయచోటి బదులు మదనపల్లె కేంద్రంగా జిల్లా
- కడపలోకి రాజంపేట.. తిరుపతిలోకి రైల్వేకోడూరు



ంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం నాడు అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాలరాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి వెంట పలువురు నేతలు ఉన్నారు. దర్శనం అనంతరం ఆలయ నిర్వాహకులు చంద్రబాబుకు ఆలయ నిర్మాణ శైలి, ఇతర విశేషాలను వివరించారు. ఆయన ఆసక్తిగా ఆలయ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటన తనకు ఎంతో ప్రశాంతమైన, ఆధ్యాత్మిక అనుభూతిని ఇచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ పర్యటనపై చంద్రబాబు స్పందిస్తూ, "ఈరోజు అయోధ్యలోని దివ్యమైన, అద్భుతమైన శ్రీరామ జన్మభూమి మందిరంలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేసుకునే భాగ్యం కలిగింది. మరోసారి ఇక్కడికి రావడం ఎంతో శాంతియుతంగా, ఆధ్యాత్మికంగా అనిపించింది. శ్రీరాముడి

- మిగతా 2వ పేజీలో



## నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు..

- నదీ జలాల పంపిణీ ప్రధాన ఎజెండాగా నేటి నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు
- ప్రత్యేక చర్చ కింద కృష్ణా జలాల అంశంపై వాడీవేడి చర్చ
- జీహెచ్‌ఎంసీ విస్తరణ, సరిహద్దుల నిర్ధారణ, జీఎస్టీ సవరణ తదితర మొత్తం ఏడు ఆర్డినెన్సులు
- డిప్యూటీ స్పీకర్‌నూ ఎన్నుకునే అవకాశం... నేటి బీఏసీ భేటీలో షెడ్యూల్ ఖరారు
- ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరుకానుండటంతో రాజకీయ వేడి
- బీఆర్ఎస్ హయాంలోని నిర్ణయాలను ఎండగట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ అస్త్రాలు
- ప్రభుత్వ తీరును తిప్పికొట్టేందుకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్
- జలాల పంపిణీలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై ఎదురుదాడికి బీజేపీ రెడీ

2లో

## 2025లో గర్వకారణమైన మైలురాళ్లు

కీలక రంగాల్లో, ప్రపంచ వేదికలపై ఎన్నో ఘనతలు సాధించాం

ఈ సంవత్సరం మనకు మహోన్నత విశ్వాసాన్ని ఇచ్చింది

'మన్ కీ బాత్'లో ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టీకరణ





## కేసీఆర్.. రూ.2 వేల కోట్ల లెక్క చెప్పు

2లో

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

అల్లుళ్లు దోచుకున్నట్లు కూతురు కవితే చెప్పింది

కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా రూ.1.20 కోట్లు జీతం తీసుకున్నారు

నల్లగొండలో కాంగ్రెస్ ఆవిర్భావ సభ

నల్లగొండ టూటౌన్: 'అల్లుళ్లు హరీశ్‌రావు, సంతోశ్‌రావులు రూ. 2 వేల కోట్లు దోచుకున్నారని కేసీఆర్ సొంత కూతురు కవితే చెప్పింది. వాళ్లు దోచుకున్న

2లో



## 'పాలమూరు'కు బీఆర్ఎస్ ద్రోహాన్ని ఎండగట్టాలి

- కాళేశ్వరం వేగం పాలమూరుపై చూపలేదు: సీఎం రేవంత్
- కేసీఆర్ రీడిజైన్ చేసి రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని ధ్వజం
- కృష్ణా జలాలపై మంత్రి ఉత్తమ్‌తో కలిసి సమీక్ష

# జలాంతర్గామిలో ముర్ము విహారం

న్యూఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము 'ఐఎన్ఎస్ వాఘ్‌షీర్' జలాంతర్గామిలో ప్రయాణించారు. తద్వారా మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం తర్వాత జలాంతర్గామిలో పయనించిన రెండో రాష్ట్రపతిగా ముర్ము రికార్డు సృష్టించారు. ఆదివారం కర్ణాటకలోని కర్వార్ నావికా స్థావరం ఇందుకు వేదికైంది. త్రివిధ దళాల సుప్రీం కమాండర్ అయిన ముర్ము పూర్తిగా దేశీయంగా తయారైన కల్వరీ శ్రేణి అత్యాధునిక ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ జలాంతర్గామిలో ఆదివారం ప్రయాణించారు. నావికా దళాధిపతి అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వాఘ్‌షీర్‌లో ముర్ము రెండు గంటలపాటు గడిపారు. జలాంతర్గామి పనితీరు గురించి అధికారులను ఆమె స్వయంగా అడిగి తెల్సుకున్నారు. అనంతరం జలాంతర్గామి సిబ్బందితో రాష్ట్రపతి సంభాషించారు. ఈ సందర్భంగా ఆమె నావికా దళ యూనిఫాం ధరించి ఆకట్టుకున్నారు. స్ఫూర్తినిచ్చింది: మేడిన్ ఇండియా సాఫల్యానికి తార్కాణమైన ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లో పయనించడం గొప్ప అనుభూతిని ఇచ్చిందని ముర్ము పేర్కొన్నారు. ప్రయాణానంతరం అందులోని అతిథుల పుస్తకంలో ముర్ము తన మనోభావాలకు అక్షర రూపమిచ్చారు. "జలాంతర్గామిలోకి ప్రవేశం, అందులో ప్రయాణం, సాహసికులైన నావికులు, నావికాధికారులతో విలువైన సమయం గడపడం నాకు మరపురాని అనుభూతిగా మిగిలిపోతాయి. 'వీర వర్చస్వ విజయ' అన్న స్వీయ స్ఫూర్తి వాక్యాన్ని ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ నిత్యం నిజం చేసి చూపుతూ వస్తోంది. ఎన్నో సాహస కార్యాలను విజయవంతంగా నెరవేర్చింది. దాని సిబ్బంది నిరంతర అప్రమత్తత, అంకితభావం అబ్బురపరుస్తున్నాయి. వారి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఉత్సాహం నాలోనూ మరెంతో స్ఫూర్తి నింపాయి. మన జలాంతర్గాములు, నావికా దళం ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు నిత్యం సన్నద్ధంగా ఉన్నాయని మరోసారి వాఘ్‌షీర్ సిబ్బంది చాటారు" అంటూ ఆమె కొనియాడారు. త్రివిధ దళాలతో సుప్రీం కమాండర్ తరచూ భేటీ అవుతూ స్ఫూర్తి నింపుతున్న క్రమానికి ఇది కొనసాగింపు అని రాష్ట్రపతి కార్యాలయం తర్వాత ఒక ప్రకటనలో పేర్కొంది. మన నావికా దళ వృత్తి నిబద్ధతకు, అద్భుత పాటవానికి, నిరంతర యుద్ధ సన్నద్ధతకు వాఘ్‌షీర్ జలాంతర్గామి అద్భుత ప్రతీక అని రాష్ట్రపతి కొనియాడినట్లు ఆ ప్రకటన పేర్కొంది. 2024 నవంబర్‌లో ముర్ము పూర్తిగా దేశీయంగా తయారైన ఐఎన్ఎస్ విక్రాంత్ యుద్ధ విమానంలో ప్రయాణించడం తెలిసిందే. 2006లో నాటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఐఎన్ఎస్ సింధురక్షక్ జలాంతర్గామిలో ప్రయాణించారు.

# జంతుబలి సంస్కృతి ప్రారంభించింది టీడీపీ నేతలే

రాష్ట్రంలో ఫ్లెక్సీల వద్ద జంతుబలులు ఇచ్చి రక్తతర్పణాలు చేసే సంస్కృతిని ప్రారంభించిందే తెలుగుదేశం పార్టీ అని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర ఆరోపణలు చేశారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే, వైసీపీపై తప్పుడు ప్రచారం చేస్తూ కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. జగన్ పుట్టినరోజు సందర్భంగా రెండు వేర్వేరు ఘటనల్లో ఫ్లెక్సీల వద్ద జంతుబలి ఇచ్చారనే ఆరోపణలతో వైసీపీ కార్యకర్తలను అరెస్టు చేయడంపై పేర్ని నాని ఆదివారం స్పందించారు. "గతంలో బాలకృష్ణ సినిమా విడుదలైనప్పుడు, చంద్రబాబు పుట్టినరోజున టీడీపీ కార్యకర్తలు జంతుబలులు ఇవ్వలేదా? అప్పుడు ఈ చట్టాలు గుర్తుకు రాలేదా?" అని ఆయన ప్రశ్నించారు. కేవలం ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని అరెస్టులు చేయడం రాజకీయ కక్ష సాధింపు కాదా అని నిలదీశారు. వైసీపీ హింసను ప్రేరేపిస్తోందని, భయాందోళనలు సృష్టిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనిత చేసిన వ్యాఖ్యలను నాని ఖండించారు. అరెస్టయిన కార్యకర్తలను నేరస్తుల్లా రోడ్లపై ఊరేగించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. "జంతుబలి ఇవ్వడం నిజంగా చట్టవిరుద్ధమైతే, రాష్ట్రవ్యాప్తంగా గ్రామ దేవతల జాతరల్లో జరిగే బలులను కూడా ప్రభుత్వం నిషేధించగలదా? లేక ఈ చట్టం కేవలం వైసీపీకి మాత్రమే వర్తిస్తుందా?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తూర్పు గోదావరి, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఇటీవల జరిగిన ఈ ఘటనలకు సంబంధించి పోలీసులు మొత్తం 14 మంది వైసీపీ కార్యకర్తలను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# 2025లో గర్వకారణమైన మైలురాళ్లు

న్యూఢిల్లీ: 2025వ సంవత్సరంలో మన దేశానికి గర్వకారణమైన మైలురాళ్లు ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. జాతీయ భద్రత, క్రీడలు, నూతన శాస్త్రీయ ఆవిష్కరణలతోపాటు ప్రపంచంలో అతిపెద్ద వేదికలపై ఎన్నో ఘనతలు సాధించామని తెలిపారు. భారతదేశ ప్రభావం, కీర్తిప్రతిష్టలు అంతటా ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయని ఉద్ఘాటించారు. ప్రధాని మోదీ ఆదివారం 'మన్ కీ బాత్' భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి రేడియోలో ప్రసంగించారు. 2025లో ఇదే చివరి మన్ కీ బాత్. ఆపరేషన్ సిందూర్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఆపరేషన్ ప్రతి భారతీయుడి ఆత్మగౌరవానికి ప్రతీక అని స్పష్టంచేశారు. దేశ భద్రత విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడబోమన్న సందేశాన్ని ప్రపంచదేశాలకు ఇచ్చామని వివరించారు. నూతన భారతదేశం శక్తిసామర్థ్యాలు ప్రపంచానికి తెలిసొచ్చాయని అన్నారు. దేశ భద్రత పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదొక నిదర్శనమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రతి ఒక్కరూ మాతృభూమి పట్ల ప్రేమ, ఆరాధనతోపాటు భావోద్వేగాలు, కృతజ్ఞతలను విభిన్న రూపాల్లో వ్యక్తం చేశారని ప్రధానమంత్రి వెల్లడించారు.

**చిరస్మరణీయమైన సంవత్సరం**

"ఆపరేషన్ సిందూర్ నాటి అదే స్ఫూర్తి వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగానూ ప్రజల్లో కనిపించింది. నా పిలుపునకు వారు ఉత్సాహంగా స్పందించారు. జాతీయ గీతం 150 ఏళ్ల వేడుకలో పాల్గొన్నారు. సోషల్ మీడియాలో సందేశాలు పంచుకున్నారు. క్రీడల విషయంలో 2025 మనకు చిరస్మరణీయమైన సంవత్సరం. పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సాధించింది. మహిళల క్రికెట్ జట్టు మొట్టమొదటిసారిగా ప్రపంచ కప్‌ను సొంతం చేసుకుంది. అంధుల టీ20 ప్రపంచ కప్‌లో మన మహిళల జట్టు విజేతగా నిలిచి, చరిత్ర సృష్టించింది. ఆసియా కప్ టీ20 , పారా అథ్లెటిక్స్‌లో మన క్రీడాకారులు అద్భుతమైన విజయాలు సాధించారు. మువ్వన్నెల జెండాను సగర్వంగా రెపరెపలాడించారు.

**కన్నడనాడు, నుడి నమ్మ హెమ్మే**

భారతీయ భాషలు, సంస్కృతి ప్రపంచమంతటా విస్తరిస్తున్నాయి. వేలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫిజీ దేశంలో తమిళ భాషకు ప్రాచుర్యం లభిస్తోంది. కొత్త తరాన్ని ఈ భాషతో అనుసంధానించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దుబాయ్‌లో నివసించే కన్నడ కుటుంబాలు కన్నడ పాఠశాలను ప్రారంభించాయి. పిల్లలకు కన్నడ భాష నేర్పిస్తున్నాయి. కన్నడనాడు, నుడి నమ్మ హెమ్మే(కన్నడ భూమి, కన్నడ భాష మనకు గర్వకారణం). జమ్మూకశ్మీర్‌లోని బారాముల్లాకు సంబంధించిన మూడు బౌద్ధ స్తూపాల పాత ఫోటో ఒకటి ఫ్రాన్స్ మ్యూజియంలో కనిపించింది. కశ్మీర్‌కు రెండు వేల ఏళ్ల మహోన్నత చరిత్ర ఉంది. పురాతన కాలం నాటి మానవ నిర్మిత కట్టడాలు, వస్తువులు అక్కడ



లభ్యమయ్యాయి. కశ్మీర్ గత వైభవాన్ని అవి మనకు తెలియజేస్తున్నాయి. మణిపూర్ రాష్ట్రంలో మారుమూల ప్రాంతానికి చెందిన 40 ఏళ్ల శ్రీరామ్ మొయిరంగ్‌థెమ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఎందుకంటే అతడు తన గ్రామానికి విద్యుత్‌ను తీసుకొచ్చాడు. సౌర విద్యుత్‌తో వందలాది ఇళ్లల్లో వెలుగులు నింపుతున్నాడు. మనసు ఉంటే మార్గం ఉంటుందని మరోసారి నిరూపించాడు. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవాలని పెద్ద ఎత్తున ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాడు. దాంతో అక్కడ నిరంతరాయంగా విద్యుత్ అందుతోంది. ప్రజలు ప్రయోజనం పొందుతున్నారు. 'పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన' కింద సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి రూ.80 వేల చొప్పున అందజేస్తోంది. అర్హులైన ప్రజలు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలి.

# అయోధ్య బాలరాముడ్ని దర్శించుకున్న సీఎం చంద్రబాబు...

(మొదటి పేజీ తరువాయి)

విలువలు, ఆదర్శాలు మనందరికీ శాశ్వతమైన పాఠాలు. ఆ అవి మనకు ఎల్లప్పుడూ మార్గనిర్దేశం చేస్తూ, స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. అంతకుముందు, బాలరాముడి దర్శనార్థం అయోధ్య చేరుకున్న చంద్రబాబుకు దేవాలయ అధికారులు, ఉత్తరప్రదేశ్ ఎన్డీఏ నాయకులు ఘన స్వాగతం పలికారు. న్నమయ్య పేరుతో జిల్లా ఉండాలన్న ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. అన్నమయ్య జిల్లా పేరును కొనసాగించాలని నిర్ణయించింది. ప్రస్తుతమున్న జిల్లా భౌగోళిక స్వరూపం దాదాపుగా మారనుంది. ప్రస్తుతం రాయచోటి కేంద్రంగా ఉన్న అన్నమయ్య జిల్లా ఇక మదనపల్లె కేంద్రంగా ఉంటుంది. ఇదివరకే ప్రకటించిన మదనపల్లె కేంద్రంగా ఏర్పాటు చేసే జిల్లాను అన్నమయ్య జిల్లాగా వ్యవహరిస్తారు. రాయచోటి కూడా ఇదే జిల్లాలో ఉంటుంది. దీంతో రాజంపేట జిల్లా కేంద్రంగా ఉండాలన్న కొందరి డిమాండ్లకు, రాయచోటినే కొనసాగించాలన్న ఆందోళనలకు తావివ్వకుండా మదనపల్లె హెడ్‌క్వార్టర్స్‌గా అన్నమయ్య జిల్లాను కొనసాగిస్తారు. కొత్తగా ప్రకటించినట్టు మదనపల్లె జిల్లా పేరు మాత్రం ఉండదు. ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు వద్ద జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో ఉన్న రాజంపేటను కడప జిల్లాలో, రైల్వేకోడూరును తిరుపతి జిల్లాలో కలపాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. మిగిలిన రాయచోటి




అన్నమయ్య జిల్లాలో కొనసాగనుంది. రెవెన్యూ శాఖ ఈ మేరకు ప్రతిపాదనలు రూపొందించి మంత్రివర్గ ఆమోదం కోసం సోమవారం ఫైలు పంపించనుంది. ఆ తర్వాత జిల్లాల ఏర్పాటుపై ఫైనల్ గెజిట్ నోటిఫికేషన్లు విడుదలవుతాయి. ఈ విషయంలో దాదాపుగా నిర్ణయం తీసుకున్నట్లే అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఒకవేళ మంత్రివర్గ భేటీలో ఏదైనా అనూహ్య చర్చ జరిగి ముఖ్యమంత్రి మార్పులు సూచిస్తే ఆ దిశగా సవరణలు ఉంటాయి. మార్పులూ ప్రతిపాదించకపోతే ఇదే పద్ధతిలో అన్నమయ్య జిల్లా స్వరూపం ఉంటుందని తెలిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాంపు కార్యాలయంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశంపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోం శాఖ మంత్రి అనిత, రెవె న్యూ స్పెషల్ సీఎస్ సాయిప్రసాద్, సీసీఎల్ఏ జి.జయలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు. పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ జూమ్‌కాల్ ద్వారా మీటింగ్‌లో పాల్గొన్నారు.

# కేసీఆర్.. రూ.2 వేల కోట్ల లెక్క చెప్పు

రూ.2 వేల కోట్లకు లెక్కలు చెప్పు కేసీఆర్'అని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కాలేజీ మైదానం నుంచి కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెద్ద గడియారం సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు.ఒగత 24 నెలలుగా కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా రూ.1.20 కోట్ల జీతం తీసుకున్నారని మంత్రి విమర్శించారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఎవరూ భయపడరని, ఆ మొనగాడిని ఉతికి ఆరేస్తామని అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామ, గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారన్నారు. కానీ కేసీఆర్ సీఎం అయిన తర్వాత ఒక్క రేషన్‌కార్డు, ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. నల్లగొండ జిల్లా కనగల్ %-%గుర్రంపోడు మండలాల మధ్య నుంచి అమరావతికి ఎక్స్‌ప్రెస్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీ నుంచి ఏపీలోని అమరావతి వరకు రూ.20 వేల కోట్లతో నిర్మించనున్న ఎక్స్‌ప్రెస్‌వే రహదారి సర్వే ప్రారంభమైందని, ఈ రోడ్డు కనగల్, గుర్రంపోడు మండలాల మధ్య నుంచి అమరావతికి వెళుతుందని స్పష్టం చేశారు. కాగా, పదవులు శాశ్వతం కాదని తాను ఢిల్లీకి వెళ్లకున్నా మంత్రి పదవి వచ్చిందని అన్నారు.

# 'పాలమూరు'కు బీఆర్ఎస్ ద్రోహాన్ని ఎండగట్టాలి



హైదరాబాద్: పాలమూరు%-%రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి బీఆర్ఎస్ చేసిన అన్యాయాన్ని ఆధారాలతో ఎండగట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. జూరాల ప్రాజెక్టు నుంచి నీళ్లను తరలించడానికి 2013లో ఈ ప్రాజెక్టును నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించగా, జూరాల ప్రాజెక్టు పూర్తిగా తెలంగాణ ఆధీనంతో ఉండటంతో ఎలాంటి సమస్యలు వచ్చేవి కావని గుర్తుచేశారు. జూరాలకు వచ్చే నీళ్లను వచ్చినట్టు పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా తరలించుకోవడానికి అవకాశం ఉండేదన్నారు. జూరాలకు బదులు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీళ్లను తరలించడానికి పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టును నాటి సీఎం కేసీఆర్ రీడిజైన్ చేసి రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి ఆదివారం ఆయన సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అనుసరించిన వేగాన్ని పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో అనుసరించలేదని గత బీఆర్ఎస్ సర్కారును సీఎం రేవంత్ ఎండగట్టారు. శ్రీశైలం ఉమ్మడి ప్రాజెక్టు కావడంతో పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టుకి అనుమతులు, నీటి కేటాయింపుల విషయంలో ఏపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోందన్నారు. జూరాల నుంచే ప్రాజెక్టును చేపట్టి ఉంటే ఇప్పటికే నిర్మాణం పూర్తయ్యేదని, అంచనా వ్యయం కూడా పెరిగేది కాదని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో 2014కి ముందు ప్రతిపాదించిన/నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు కల్పించిన రక్షణ సైతం పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టుకు వర్తించేదన్నారు. ఈ ప్రాజెక్టుకి కేటాయించిన 90 టీఎంసీల్లో గోదావరి జలాల మళ్లింపు ద్వారా లభ్యతలోకి వచ్చిన 45 టీఎంసీలూ ఉన్నాయని, వాటిని ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు పునఃకేటాయింపులు జరిపే అంశం కృష్ణా ట్రిబ్యునల్%-%2 పరిధిలో పెండింగ్‌లో ఉందని గుర్తు చేశారు. మైనర్ ఇరిగేషన్‌లో పొదుపు చేసిన మిగిలిన 45 టీఎంసీలతో ప్రాజెక్టుకి తొలి దశ అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని, ఏడాదిలోగా ట్రిబ్యునల్ విచారణ పూర్తైతే.. మిగిలిన 45 టీఎంసీల కేటాయింపులూ వస్తాయని స్పష్టం చేశారు. పూర్తిగా 90 టీఎంసీలను వాడుకోవాలనే సంకల్పంతో తమ ప్రభుత్వం ఉందన్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసే ఉద్దేశం గత బీఆర్ఎస్ సర్కారుకు లేదని ఆరోపించారు. ఇప్పుడూ తప్పుడు ఆరోపణలతో అడ్డంకులు సృష్టిస్తోందని మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కృష్ణా బేసిన్‌లోని పెండింగ్ ప్రాజెక్టులను సైతం ఎందుకు పూర్తి చేయలేకపోయారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 2014కు ముందు పెండింగ్‌లో ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులు 2023లో బీఆర్ఎస్ అధికారం నుంచి దిగే నాటికి అలానే పెండింగ్‌లో ఉండిపోయాయన్నారు. బీఆర్ఎస్ చేసిన ద్రోహంతోనే కృష్ణా జలాల విషయంలో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందన్నారు. శ్రీశైలం నుంచి ఏపీ 2004%-%14 మధ్య తరలించుకున్న నీళ్లతో పోల్చితే 2014%-%23 మధ్య తరలించుకున్న నీళ్లు చాలా ఎక్కువని గుర్తుచేశారు. ఏపీ అక్రమంగా చేపట్టిన పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంపు.

# ప్రధాని మోడీ రాజీనామా చేయాలని సీఎం యోగి డిమాండ్!

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు సంబంధించిన ఒక వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతోంది. ఆ వీడియోలో బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతున్న వేధింపులను ప్రస్తావిస్తూ.. బంగ్లాదేశ్‌పై దాడి చేయలేకపోతే ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేసినట్లు వీడియోలో ఉంది. అలాగే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌ను బెదిరించినట్లుగా కూడా ఆ క్లిప్‌లో వినిపిస్తోంది. ఈ వీడియోను ఓ మీడియా సంస్థ దర్యాప్తు చేసింది. అందులో ఈ వీడియో పూర్తిగా డీప్‌ఫేక్ అని తేలింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో ఈ వీడియోను ఎడిట్ చేసినట్లు నిర్ధారణ అయింది. నిజమైన వీడియోలో యోగి ఆదిత్యనాథ్ బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అఘాయిత్యాల అంశాన్ని లేవనెత్తారు కానీ, వైరల్ వీడియోలో చెప్పినట్లుగా ప్రధాని రాజీనామా చేయాలన్న మాటలు గానీ, ఇతర దేశాలపై బెదిరింపులు గానీ చేయలేదు. డిసెంబర్ 25, 2025న ఇన్‌స్టాగ్రామ్ యూజర్ %ఆఖిఎ–స్త్రుఅయి%బిబి ఈ వీడియోను షేర్ చేశాడు. "బంగ్లాదేశ్ పాకిస్థాన్ నుంచి విడిపోయి ఉండకపోతే హిందువులను ఇలా కాల్చేవారు కాదు.. ప్రధాని మోడీజీ, మీరు బంగ్లాదేశ్‌పై దాడి చేయలేకపోతే మీ పదవికి రాజీనామా చేయండి. మేము ధార్మిక సైనికులం, అఖండ భారత్‌లో భాగంగా బంగ్లాదేశ్‌ను తిరిగి స్వాధీనం చేసుకుంటాం.. ఇవన్నీ పాకిస్థాన్‌కు చెందిన ఆసిమ్ మునీర్ పన్నాగం.. పాకిస్థాన్ తన హద్దుల్లో ఉండేలా మునీర్‌పై చర్యలు తీసుకోవాలి." అని ఆ వీడియోలో యోగి అన్నట్లు ఉంది. ఈ వీడియో నిజమా కాదా తెలుసుకునేందుకు మీడియా సంస్థ గూగుల్ సెర్చ్ చేసింది.

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు.

హైదరాబాద్: నదీ జలాల పంపిణీ అంశమే ప్రధాన ఎజెండాగా సోమవారం అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. కృష్ణా జలాల విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలపై ఈ సమావేశాల్లో వాడీవేడి చర్చ జరగనుంది. ఇందుకోసం అధికార కాంగ్రెస్‌తోపాటు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, లెఫ్ట్ పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ తీసుకున్న నిర్ణయాలను ఎండగట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటుండగా, కాంగ్రెస్ వాదనలను సమర్థంగా తిప్పికొట్టడంతోపాటు తాము తీసుకున్న పకడ్బందీ చర్యలను ఆధారాలతో సహా ప్రజల ముందు పెట్టేందుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఈ రెండు పార్టీలు నదీ జలాల విషయంలో అనుసరిస్తున్న వైఖరిపై ఎదురుదాడి చేస్తామని బీజేపీ చెబుతుండగా, ఈ చర్చలో తమ వంతు పాలుపంచుకునేందుకు ఎంఐఎం, సీపీఐ కూడా రెడీ అయ్యాయి. ఈసారి అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ కూడా హాజరుకానుండటంతో చలికాలంలో అసెంబ్లీ వేదికగా నీటి మంటలు పుట్టనున్నాయి. శీతాకాల సమావేశాల్లో భాగంగా శాసనసభ, శాసన మండలి సోమవారం ఉదయం 10:30 గంటలకు కొలువు తీరనున్నాయి. గతంలో ప్రభుత్వం తీసుకొచ్చిన ఏడు ఆర్డినెన్సులను తొలిరోజే అసెంబ్లీ ముందుకు తేనున్నారు. ఈ జాబితాలో జీహెచ్‌ఎంసీ విస్తరణ, సరిహద్దుల నిర్ధారణ, శివారులోని 27 మున్సిపాలిటీల విలీనం, జీఎస్టీ సవరణ, ముగ్గురు పిల్లలున్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం తదితరాలున్నాయి. సోమవారం సభ ప్రారంభం కాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ వస్తు సేవల పన్ను (సవరణ)%-%2025 ఆర్డినెన్సును సభ ముందుంచుతారు.

# నూతన సంవత్సర వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలి

హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు...

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలి...

కొత్త సంవత్సరం వేడుకలపై పోలీసు వారి సూచనలు తప్పకుండా పాటించాలి...

చౌటుప్పల్ సీఐ జి.మన్మధ కుమార్

**చౌటుప్పల్.డిసెంబర్ 28. ప్రభాత సూర్య :** 2026 నూతన సంవత్సర వేడుకల పేరుతో రోడ్లపై హంగామా సృష్టిస్తూ, అతిగా హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని చౌటుప్పల్ సీఐ జి.మన్మధ కుమార్ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కొత్త సంవత్సరాన్ని స్వాగతించడం ఓ వేడుకగా ఉండాలని, వేధింపులకు హింసకు కారణం కారాదని తెలిపారు. శాంతి భద్రతలు కాపాడడంలో రాజీ ఉండదన్నారు. మత్తులో రోడ్లపై వేగంగా, ఇష్టారాజ్యాంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులు కాకూడదన్నారు. పోలీసులు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అప్రమత్తమై పక్కా కార్యాచరణతో రంగంలోనికి దిగుతున్నారని తెలిపారు . నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతిక్రమించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ మన్మధ కుమార్ హెచ్చరించారు. ఎక్కడకూడా పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్రమములు నిర్వహించరాదన్నారు. ఫామ్ హౌస్, క్లబ్స్,గేటెడ్ కమ్యూనిటీలలో అనుమతిలేకుండా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు. పరిమితి మించి డీజే సౌండ్ వాదరాదని,ప్రజలను




భయాందోలనకు, ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్స్, ఆర్.కె స్ట్రా సౌండ్ సిస్టమ్ లేదా అత్యధిక మొతాదులో గల సౌండ్ సిస్టమ్ డి.జె వంటి ఏర్పాట్లు నిషేధించడం జరిగిందన్నారు. ఎందుకంటే కొన్ని ప్రదేశాలలో వృద్ధులు లేదా అనారోగ్యంతో బాదపడుతున్నవారికి, గుండె జబ్బులు ఉన్నవారి ప్రాణాలకు వాటి ముప్పువాటిల్లే అవకాశం ఉందన్నారు.

**ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలి...**

పోలీస్ స్టేషన్ పరిధిలలో నూతన సంవత్సర వేడుకలను ఎక్కువ నిర్వహించే అవకాశం ఉంటుందని కావున ఈ వేడుకల సందర్భంగా ప్రతీ వాహనాదారుడు తూ.చ తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా జాతీయ రహదారులపై, ప్రధాన కూడలిల వద్ద పోలీసు సిబ్బంది చర్యలు తీసుకోనున్నారని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు,నిబంధనలు అమలు తీరును మరింత పటిష్టంగా అమలు పరుస్తున్నట్లు తెలిపారు . ప్రధాన జంక్షన్లలో డ్రంకన్ డ్రైవ్, రోడ్లపై పోలీస్ గస్తీ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలలో సాయంత్రం 6 గంటల నుండి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి వాహానాల తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపట్టనున్నట్లు సీఐ తెలిపారు.పోలీస్ నిబంధనలు ఎవ్వరయిన అతిక్రమించిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలుపుతూ పలు సూచనలను చేశారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం,మైనర్లు, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని కావున తల్లి దండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వవద్దని కోరారు.పట్టుబడితే మైనరుపై, వాహనం యాజమానిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహానాలను శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహానాలు సీజ్ చేస్తామన్నారు. అధిక వేగంతో వాహానాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి కావున నెమ్మదిగా నడపాలని సూచించారు. మద్యం తాగి వాహానాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు . గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహానాలతో ర్యాలీగా వెళ్లడం లాంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్ నిబంధనలను తప్పకుండా పాటిస్తూ సంబంధిత పోలీస్ వారికి సహకరించలని సిఐ మన్మధ కుమార్ కోరారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోతున్నారు..

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**హత్నూర ( నర్సాపూర్) తెలుగు జనశక్తి) డిసెంబర్28:** కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన రహిత విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలు నష్టపోతున్నారనీ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని పెద్ద చెరువులో ప్రభుత్వం పంపిణీ చేసిన చేప పిల్లలను పెద్ద చెరువులో ఎమ్మెల్యే వదిలారు.అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత విధానం వల్ల అన్ని వర్గాల ప్రజలు నష్టపోతున్నారని అన్నారు. కెసిఆర్ పాలనలో సరైన సమయానికి చేప పిల్లల ముదిరాజులకు గాని, జాలర్లకు గాని ఇచ్చి ఆదుకున్నారని తెలిపారు.చేప పిల్లలను గత మూడు నెలల క్రితమే వదలాల్సింది, ప్రభుత్వం వర్షాకాలంలో ఇవ్వవలసిన చేప పిల్లలను ఈ సమయంలో ఇస్తే చెరువులో ఉన్న పెద్ద చేపలు ఈ చాపలను తినే ప్రమాదం ఉంది కాబట్టి దిగుబడి రాక ముదిరాజులు నష్టపోతారని అని అన్నారు. ప్రభుత్వం నుండి చేప పిల్లలు సరైన సమయంలో రాకపోవడం మూలంగా ముదిరాజులు వారే సొంతగా సీడ్స్ తెచ్చుకొని చేప పిల్లలను చెరువులో వదిలారని తెలిపారు. హత్నూర మండలంలోని సగానికి సగం చెరువులకు చేప పిల్లలు ప్రభుత్వం ఇవ్వలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క అనాలోచిత నిర్ణయాలవల్ల ఆలస్యం అయిందన్నారు.దీంతో ( ముదిరాజులు) మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడ్డదన్నారు.గత కేసి ఆర్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.రైతులు రైతు భరోసా రాక,యూరియా సమయానికి దొరకక,అదేవిధంగా అన్ని వర్గాల ప్రజలు నష్టపోతున్నారనీ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారి మధుసూదన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, హత్నూర నూతన సర్పంచి నల్లోల్ల ఎల్లయ్య,బి ఆర్ ఎస్ నాయకులు శివ శంకర్ రావు,పండుగ రవి కుమార్, మేరేజ్, రవీందర్, వీరేశం, మైనేని శ్రీకాంత్, అంబటి అర్జున్, సిద్దు, శేఖర్, ఆంజనేయులు, నరేందర్, వెంకటేశం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్పగించిన బాధ్యతలను ప్రజా ప్రతినిధులుగా నిబద్ధతతో సేవలందించాలి

భువనగిరి జిల్లా అధ్యక్షులు జూపల్లి నాగేష్

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు మెంబర్లను సన్మానించిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

కార్యక్రమ నిర్వాహకులు జూపల్లి నర్సిముల

**భువనగిరి, డిసెంబర్ 28( ప్రభాత సూర్య):** ప్రజలు నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను ప్రజా ప్రతినిధులు నిబద్ధతతో సేవలందించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు జూపల్లి నాగేష్ సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికైన రజక సంఘం నాయకులను ఆదివారం చీకటి మామిడి గ్రామంలో సన్మాన కార్యక్రమం జూపల్లి నర్సింహులు ఆర్గనైజింగ్ చేయగా గ్రామ అధ్యక్షులు జూపల్లి జంగయ్య, గ్రామ పెద్దమనిషి జూపల్లి మల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమనికి విశిష్ట అతిథులుగా గ్రామ సర్పంచ్ తిరుమని నాగరాజు గౌడ్ ,ముఖ్య అతిథులుగా ఏబిడియంఎస్ జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ రాజా సర్,రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,జిల్లా అధ్యక్షులు జూపల్లి నాగేష్ , మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, యూత్ అధ్యక్షులు పొలాస సాయి కుమార్ హాజరై నూతన ప్రజా



ప్రతినిధులను ఘనంగా సన్మానించి అభినందించారు.

అ వర్ణురు సర్పంచ్ గా గట్టికొప్పుల సరిత మచ్చెంధర్ వార్డు మెంబర్లు గట్టికొప్పుల మేఘన మహేందర్, గట్టికొప్పుల యాదలక్ష్మీ మచ్చెంధర్, గట్టికొప్పుల దివ్య శ్రీరాం కో- ఆప్షన్ మెంబర్, బస్వపూరం గ్రామ వార్డు మెంబర్ ముదిగొండ హేమలత జమ్మయ్య లను ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన వాయిల్లపల్లి గ్రామ సర్పంచ్ గా సరళ -చంద్రయ్య , చీకటి మామిడి గ్రామ ఉపసర్పంచ్ గా జూపల్లి భూమయ్య , వార్డు మెంబర్లుగా జూపల్లి సాయి కుమార్ , బొడ్డుపల్లి స్వామి, జూపల్లి లావణ్య, రాచమల్ల అనుష,తుంకుంట స్వప్న,వరిగంటి సత్యయ్య, జూపల్లి లత,కోలిపాక నర్సింగరావు కొడపాక నర్సిములు ముదిగొండ నరేష్ ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల అశోక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాండ్ల బాల్ రాజ్,జిల్లా ఉపాధ్యక్షులు మరిపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బొల్లారం జహంగీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి ఆంజనేయులు, జూపల్లి నర్సిముల,జిల్లా నాయకులు గొలనుకొండ పాండు, బొమ్మలరామారం శ్రీకాంత్,జూపల్లి సాయి కుమార్ ,మాజీ వార్డు మెంబర్ జూపల్లి చంద్రమౌళి, జూపల్లి బాబు వివిధ గ్రామాల రజక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట బిఆర్ఎస్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా పల్లె సంతోష్ గౌడ్



**రాజపేట,డిసెంబర్ 28( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని చిల్మెడి ఫంక్షన్ హాల్ లో నూతనంగా గెలిచిన టిఆర్ఎస్ పార్టీ సర్పంచులకు మండల పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సర్పంచ్ ఫోరంల అధ్యక్షునిగా రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజాపేట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి,మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్,సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్ర గోకుల జశ్వంత్, నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఇండ్ల అనూష సుమన్, సంపత్ కుమార్, బొడ్డు భాస్కర్,ఠాకూర్ లావణ్య ,ధర్మేందర్ సింగ్ ఇండ్ల రాజయ్య, పయ్యావుల ఎల్లయ్య, జిన్నపల్లి బాలరాజు రెడ్డి, కొండ ప్రమీల పాండరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భవ దినోత్సవంలో పాల్గొన్న మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకులు రహీం షరీఫ్

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 28( ప్రభాత సూర్య):** గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిం చిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాం గ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మలా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకులు రహీం షరీఫ్





## సాగర్ నీటి మెయిన్ పైపులైను లీకేజీ పనులు పరిశీలించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 28( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆదేశానుసారం నారాయణపురం మండల కేంద్రంలోని హాస్పిటల్ రోడ్డు మెయిన్ సాగర్ పైపులైను గత రెండు సంవత్సరాలుగా పగిలిపోయి నీరు వృధాగా పోవడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో నూతన సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన ఉప్పల విజయలక్ష్మి -లింగస్వామి ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి వార్డు మెంబర్లతో కలిసి సాగర్ నీటి మెయిన్ పైప్ లైన్ పనులను సందర్శించారు... ఈ కార్యక్రమంలో నారాయణపురం మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, మాజీ ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, గ్రామ ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి , వార్డు సభ్యులు మందుగుల బాలకృష్ణ, పందుల యాదగిరి, సురపల్లి వెంకటేష్, మహమ్మద్ అలీమా యూసుఫ్, చిలువేరు రమాదేవి శంకర్, పట్నం బాలకృష్ణ గౌడ్, సింగపంగా ప్రశాంతి రమేష్, సింగం బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

## ఇంటి నిర్మాణానికి మెటీరియల్ పంపిణీ చేసిన పుట్టపాక ఉప సర్పంచ్ బండమీది కిరణ్ కుమార్



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 28( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పుట్టపాక గ్రామానికి చెందిన పిట్ట ముత్యాలు ఇందిరమ్మ ఇల్లు బేస్ మెంట్ వరకు కట్టి పైపనులు చేసుకోలేని పరిస్థితిలో ఆర్థిక ఇబ్బంది ఉందని తెలుసుకొని పుట్టపాక ఉపసర్పంచ్ బండమీది కిరణ్ కుమార్ ఒక ట్రిప్పు ఇటుకను ఇప్పియడం జరిగింది దానికి వారి కుటుంబ సభ్యులు సంతోష వ్యక్తుపరిచారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ పుట్టపాకలో పేదవారికి ఎవరికి సమస్య వచ్చినా కష్టమొచ్చిన కచ్చితంగా అక్కడ మేము ఉండి మా వంతు సహాయంగా అండగా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిట్ట కృష్ణ, గజం భద్రయ్య,బండమీది రాజు, సుక్క శంకర్, గంజి సునీల్, పిట్ట సుధాకర్,చెరుపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు



# కోతులు కుక్కల బెడద నుంచి గ్రామానికి త్వరలో విముక్తి

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 28(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కోతులు, కుక్కల బెడద విపరీతంగా ఉండడంతో సర్పంచిగా గెలిచిన తర్వాత గ్రామంలో కోతులు, కుక్కలు లేకుండా చేస్తా అన్న మాట నిలబెట్టుకుంటున్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. ఆదివారం కోతులు పట్టేవారిని పిలిపించి మాట్లాడారు వారు రెండు మూడు రోజుల్లో వచ్చి కోతులు కుక్కలు పట్టే కార్యక్రమం చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, మాజీ ఎంపీటీసీ బచ్చన గోని గాలయ్య, వార్డు సభ్యులు మందు గుల బాలకృష్ణ, పందుల యాదగిరి, సూరపెల్లి వెంకటేష్, మహమ్మద్ అలీమా యూసుఫ్, చిలువేరు రమాదేవి శంకర్, పట్నం బాలకృష్ణ గౌడ్, సింగపంగా ప్రశాంతి రమేష్, సింగం బిక్షపతి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ధ్వంసమైన పైపులైన్లు, మరుగుదొడ్ల పనుల ప్రారంభం

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 28(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరుగుదొడ్లు లకు నీటి సౌకర్యం సరిగా లేకుండా ధ్వంసమైన పైపులైను ఆదివారం స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి దృష్టికి రాగా వాటిని పరిశీలించి వెంటనే మరమ్మత్తులు నిర్వహించి ప్రజలకు, ఆసుపత్రి సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం లేకుండా ఉండాలని వసతులు కల్పించారు. 2,000 లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, మాజీ ఎంపీటీసీ బచ్చన గోని గాలయ్య, వార్డు సభ్యులు మందు గుల బాలకృష్ణ, పందుల యాదగిరి, సూరపెల్లి వెంకటేష్, మహమ్మద్ అలీమా యూసుఫ్, చిలువేరు రమాదేవి శంకర్, పట్నం బాలకృష్ణ గౌడ్, సింగపంగా ప్రశాంతి రమేష్, సింగం బిక్షపతి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడాని తీవ్రంగా ఖండిస్తున్నా

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 28( ప్రభాత సూర్య):** ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ ఆదివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసించడం జరిగింది. ఎన్నో ఉద్యమాల ఫలితంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న కొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నీరుగా గార్చటం తో పాటు అమలు బాధ్యతలు నుంచి తప్పించుకునేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రపూరితముగా జాతిపితమహాత్మా గాంధీ పేరును తొలగించడాని తీవ్రంగా ఖండిస్తున్నా ము. పేదలకు గ్రామీణ ప్రాంతాల కూలీలకు ఎంతో భరోసాగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేయడం పేదల కూలీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా బిజెపి ప్రభుత్వం చేయటం విరమించుకోవాలని కోరనైనది. పేదలకు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించటం వెంటనే విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడమైనది. బడుగు బలహీన వర్గాలు కూలీలు నిరుపేదలను పొట్ట కొట్టడం కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఈ సందర్భంగా రాస్తారోకోను ఉద్దేశించి డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయల డిసిసి కార్యదర్శి నోముల



డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ

మాధవరెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ దోనూర్ జైపాల్ రెడ్డి మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి నయీమ్ షరీఫ్,సీనియర్ నాయకులు జక్కడి బాల్ రెడ్డి,స్థానిక ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,పుట్టపాక మాజీ సర్పంచ్ సామల భాస్కర్ బీసీ సెల్ మండల అధ్యక్షులు రతుపల్లి యాదయ్య, ఐఎన్టియుసి మండల అధ్యక్షులు రాచకొండ లింగస్వామి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్ బాబు,గుదే మల్లేష్ యాదవ్,మండలయూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిలువేరు శంకర్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కొండ నవీన్ గౌడ్ 1వా వార్డ్ మెంబర్లు బలుగూరి శివకుమార్,4వ వార్డ్ మెంబర్ సురపల్లి వెంకటేశం, మాజీ వార్డ్ మెంబర్ బొమ్మరబోయిన రవికుమార్ చెరుకుపల్లి భాస్కర్,రాస మల్ల వీరస్వామి,ఏపూరి గోపాల్,బోయినీ శంకరయ్య కొత్తగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ జంగయ్య,కాంగ్రెస్ నాయకులు పాల కుర్ల స్వామి గౌడ్ , మారగొని శంకర్ గౌడ్ గుని గంటి రాజు గౌడ్,కడారి యశ్వంత్ యాదవ్ గొల్లూరి బిక్షంసాగర్, అయితగోని వెంకన్న గౌడ్, రేవనపల్లి బిక్షపతి,పెద్దగోని రాజు చిలువేరు నరసింహ. వాంకుడోత్ శీనయక్ ముందుగుల గంగయ్య మందు గుల శ్రీనివాసులు. ఈసం శివకుమార్. రిపోర్టర్ సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో పోటీకి సిద్ధం

### ఐ యు ఎం ఎల్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ షకీల్




**నల్లగొండ డిసెంబర్ 28 ప్రభాత సూర్య:** రాబోయే కార్పొరేషన్, మున్సిపాలిటీ, శాసనసభ ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయడానికి తెలంగాణలో సిద్ధంగా ఉందని ది ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ షకిల్ అన్నారు. ఆదివారం నల్గొండలోని రామగిరి లోగల ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. తమిళనాడు,కేరళ రాష్ట్రలలో తమ పార్టీ బలంగా ఉందని అన్నారు. తమ పార్టీ గెలిచిన చోట ప్రతి ఒక్కరికి ఉచిత విద్య వైద్యం అందాలని పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన పార్టీలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నాయని అన్నారు. అవితి లేని సమాజం కోసం తాము ప్రయత్నం చేస్తున్నామన్నారు. విద్య, ఉపాధి ముస్లింలకు అందని ద్రాక్షగా మారిందన్నారు. తాము అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించడానికి, ఉపాధి కల్పించడానికి కృషి చేస్తామన్నారు. నల్గొండ జిల్లాలో కూడా పార్టీని విస్తరిస్తామని అన్నారు. దేశంలో అన్ని కులాలు, మతాలు కలిసి నివసిస్తున్నాయని అన్నారు కానీ కొంతమంది వారి మధ్య విభేదాలు తీసుకురావడానికి కృషి చేస్తున్నాయని అన్నారు. తమ పార్టీకి అనుబంధంగా విద్యార్థి ,యువజన ,మహిళా సంఘాలు ఉన్నాయని అన్నారు. అందరినీ కలుపుకొని సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రజలు తమ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ షేక్ చాంద్బాషా , కోశాధికారి అహ్మద్ బిలాల్ ,రాష్ట్ర నాయకులు ఎస్కె జహంగీర్ ,ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాజీ బాబా , నల్గొండ జిల్లా జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ ఫజల్ ,పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జావిద్ , ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జహంగీర్, కోశాధికారి అబ్దుల్ ముఖిత్, ఎండి రషీద్ అయూబ్, అఫ్రోజ్ పాల్గొన్నారు.

# సిగాచి పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ రాజ్ సిన్హా అరెస్ట్

### జుడీషియల్ రిమాండుకు తరలింపు..

### వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 28:** పాశమైలారం పారిశ్రామిక వాడలోని, సిగాచి పరిశ్రమలో సంభవించిన అగ్ని ప్రమాదం ఘటనపై భానూర్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెం.184/2025, బి ఎన్ ఎస్ సెక్షన్లు 105, 110, 118(1), 118(2) ప్రకారం కేసు నమోదు చేయడం సంగారెడ్డి ఎస్పీ పరతోష్ పంకజ్ తెలిపారు. ఈ కేసు ఇంకా పూర్తి కాలేదని ఇన్వెస్టిగేషన్ లో భాగంగా నిందితుడైన సిగాచి పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ - అమిత్ రాజ్ సిన్హా ను నిన్న తేది: 27.12.2025 సాయంత్రం అరెస్ట్ చేసి, జుడీషియల్ రిమాండుకు తరలించడం జరిగిందని తెలిపారు. అరెస్ట్ అనంతరం న్యాయస్థానం నిందితుడిని 14 రోజుల జుడీషియల్ రిమాండుకు (జ్యూడిషల్ కస్టడై) ఆదేశించడం జరిగింది. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు.



# నల్గొండలో ట్రూ జోన్ సోలార్ షాపు ప్రారంభం- ట్రూ జోన్ సీఈవో శ్రీనివాస్

**నల్గొండ డిసెంబర్ 28 ప్రభాత సూర్య:** నల్గొండ పట్టణ కేంద్రంలో హైదరాబాద్ రోడ్డులో గల వివేకనంద విగ్రహం ఎదురుగా ఆదివారం ట్రూ జోన్ సీఈవో శ్రీనివాస్, టీజీ ఎస్పీడీసీఎల్ జనరల్ మేనేజర్ రంగారెడ్డి అంజయ్య ట్రూజాన్ నిర్వాకులు చింతపల్లి కృష్ణ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా పెరుగుతున్న విద్యుత్ ధరలకు భారం కాకుండా రెసిడెన్షియల్ సోలార్, కమర్షియల్ సోలార్, ఇండస్ట్రియల్ సోలార్, డొమెస్టిక్ సోలార్, మొదలగు అయినవి ట్రూజాన్ సోలార్ ఇన్సులేషన్ నిర్వహించబడునని ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ, మరియు గూడెంలు ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని నమ్మకం నాణ్యతకు మారుపేరు మంచి సర్వీసు లభించునని మా యొక్క షాపును సందర్శించి అవగాహన, అనుమానాలు నివృతం చేసుకోగలరని




భారతదేశంలో ట్రూ జోన్ సోలార్ బ్రాండ్ అని రాయితీ పొందే విధానం సైట్ విజిట్, సైట్ సర్వే, డిజైన్, ఇన్స్టాలేషన్, నెట్ మేటరింగ్, సబ్సిడీ అనే పద్ధతుల ద్వారా కేంద్ర ప్రభుత్వం రాయితులను అందిస్తుందని కస్టమర్లు కు కోరారు ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎన్ పి ఎల్ ..సీజన్ 5 నూతన అధ్యక్షుడి గా కొండ నవీన్ గౌడ్

### త్వరలో 2026 ఎస్ ఎన్ పి ఎల్ సీజన్ 5

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 28( ప్రభాత సూర్య ): గత 4 సంవత్సరాలు గా ప్రతి సంక్రాంతి పండగకు నిర్వహిస్తున్న సంస్థాన్ నారాయణపురం ప్రీమియర్ క్రికెట్ లీగ్ కు సహకరిస్తున్న నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ సహకారంతో ఎస్ ఎన్ పి ఎల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల నాగరాజు అధ్యక్షతన దిగ్విజయంగా ఎంతో బ్రహ్మాండంగా నిర్వహించడం జరుగుతుంది. అలాగే ఈ సంవత్సరం కూడా అదే ఉత్సాహంతో క్రీడా పోటీలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటూ ఈరోజు ఎస్ ఎన్ పి ఎల్ కమిటీ సభ్యుల తో మీటింగ్ ఏర్పాటు చేసుకొని 2026 ఎస్ ఎన్ పి ఎల్ సీజన్ 5 అధ్యక్షుడిగా కొండ నవీన్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన అధ్యక్షుడు కొండ నవీన్ గౌడ్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల నాగరాజు, కమిటీ సభ్యులు.. అనంతరం అధ్యక్షులు నవీన్ గౌడ్ మాట్లాడుతూ త్వరలోనే 2026 ఎస్ఎన్పిఎల్



సీజన్ 5 షెడ్యూల్ ని తెలుపుతామని అన్నారు.. ఈ కార్యక్రమంలో. ఎస్ ఎన్ పి ఎల్ కమిటీ సభ్యులు కొండ శ్రీకాంత్ గౌడ్, సురపల్లి వెంకటేష్,దూసరి నారాయణ,పల్లె ఆనంద్ గౌడ్, పెద్దగొని రాజు, చెరుకుపల్లి భాస్కర్, గంగపురం సాయి ,సింగం కృష్ణ, కొప్పు రామకృష్ణ, మోగుదాల ప్రదీప్,మిరియాల శ్రీహరి, కడారి యశ్వంత్,చెరుకుపల్లి శ్రీకాంత్,వినుకొండ అజయ్, దేవరకొండ కార్తీక్, కట్ట నవీన్, బల్లెం జస్వంత్ తదితరులు పాల్గొన్నారు

# ఊరూరా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసామ బిఆర్ఎస్ నేతలకు కనబడటం లేదా....?

## మీ ప్రభుత్వంలోనే కదా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసింది మరి మీరెందుకు ఇవ్వలేదు.

## బిఆర్ఎస్ పార్టీకి కోవర్ట్ లుగా మారితే పార్టీ నుంచి బహిష్కరిస్తాం.

## :మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 28:** నర్సాపూర్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందని, మరి ఇల్లు పూర్తి చేయకుండా ఏమి చేసి ఈరోజు మా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఇండ్ల నిర్మాణం పూర్తయిన సంవత్సరం తర్వాతనే అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయని, మీ ప్రభుత్వ సమయంలో మరి ఇల్లు పూర్తి చేయకుండా కాలయాపన చేసిన బిఆర్ఎస్ నాయకులు నేడు నాటకాలు ప్రదర్శిస్తున్నారని అన్నారు. నర్సాపూర్ పట్టణంలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజలను ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నారని, డబల్ బెడ్ రూమ్ ల విషయంలో మా ప్రభుత్వాన్ని నిలదీసి నిందలు వేసే ప్రయత్నం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మానుకోవాలని, లేదంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. నర్సాపూర్ నియోజకవర్గంలో మీరే ఎమ్మెల్యేగా ఉండి నాకు ఎలాంటి నిధులు లేక పనులేమీ చేస్తలేనని మీరే చెప్తున్నా పరిస్థితి ఉంది, మరి వారికి ఇప్పుడే నిధులు ఎక్కడి నుండి వస్తాయి అది మీరే తెలిపారు అని అన్నారు. నూతనంగా గెలిచిన సర్పంచ్లకు సీఎం రేవంత్ రెడ్డి నిధులు కేటాయిస్తామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, మరి రేవంత్ రెడ్డి పుణ్యాన ఈరోజు వందల కొద్ది సీఎం రిలీఫ్ ఫండ్స్ పంపిణీ చేస్తున్నారూ,మరి ఈ నిధులు ఎక్కడి నుండి వచ్చాయని మీరు పంపిణీ చేస్తున్నారు అని అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని డబల్ బెడ్ రూమ్లు మార్చి నెల వరకు కొన్ని పనులు చేసేవి ఉన్నాయి అవి పూర్తి చేసి కచ్చితంగా ఉగాది పండుగ వరకు ఇండ్లు పంపిణీ చేస్తామని ఆయన గుర్తు చేశారు. ఈ విషయమై నర్సాపూర్ పట్టణంలోని పేదలు ఎవ్వరు కూడా బాధపడవద్దని కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఉండే పార్టీ అని ఆయన తెలిపారు. నర్సాపూర్ పట్టణంలోని బడుగు బలహీన వర్గాలకు చెందిన పేదలను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తీసుకొచ్చి రోడ్డుపైన కూర్చోబెడుతుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ భూములను కబ్జా చేశారని, ఆ కబ్జాలను కచ్చితంగా వెలికి తీస్తానని, వీరి వెనకాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా ఎవరైనా ఉంటే కచ్చితంగా వారి పైన కూడా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో కూడా కోవర్ట్ పనులు చేసే వారు ఎవరైనా ఉంటే ఆ పనులు మానుకోవాలని, లేదంటే తగిన శిక్ష అనుభవించవలసి వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ మండల అధ్యక్షుడు మల్లేశం, శ్రీనివాస్ గుప్తా, కాజీపేట సర్పంచ్, మహేష్ గౌడ్, లలిత నర్సింగ్ నాయక్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి మాలదారులకు

# అన్న ప్రసాద వితరణ

## మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్

**చౌటుప్పల్.డిసెంబర్ 28. ప్రభాత సూర్య :** నలభై ఒక్క రోజులపాటు నియమ నిష్ఠలతో అయ్యప్ప స్వామి దీక్ష చేస్తున్న అయ్యప్పలకు అన్న ప్రసాద వితరణ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తాజా మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్ లు అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో ఆదివారం అయ్యప్ప స్వామికి వారు ప్రత్యేక పూజలను నిర్వహించి అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని తాజా మాజీ కౌన్సిలర్ తాడూరు పరమేష్-శిరీషలు కూతురు కృతిక, కుమారుడు మృదుల్ విరాట్ లతో కలిసి అయ్యప్ప స్వామి మాలదారులకు, భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అయ్యప్ప స్వాములు నియమ నిష్ఠలతో స్వామి దీక్ష చేయడం అనేది చాలా అదృష్టమని అన్నారు. ఆ అయ్యప్పపై భక్తితో, ధ్యానంతో ముందుకు వెళ్తేనే దీక్ష విజయవంతమై స్వామి కృపకు పాత్రులు అవుతారన్నారు.ప్రజలు మంచి మార్గంలో నడుస్తూ స్వామి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామిని కోరుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు అన్నదాతలను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాడూరి రామచంద్రం యాదమ్మ దంపతులు, తాడూరి వెంకటేశం అర్చన దంపతులు, రాహుల్, అనిరుద్, దేవాలయ వ్యవస్థాపకలు గురుస్వాములు బొబ్బిళ్ల మురళి, తూర్పాటి శంకర్, దేవాలయ ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు, అంతటి రాము,గౌడ్,సుక్క సుదర్శన్,పెద్దగోని రమేష్ గౌడ్,కుంటల శశికాంత్, బాలగోని మల్లేశం గౌడ్, బాలగొని రాము గౌడ్, బాలగోని లక్ష్మణ్ గౌడ్, పాశం కృష్ణ,పల్సం రాజేష్ గౌడ్, బొడ్డు రాజేందర్ రెడ్డి,పెంబర్ల గణేష్,జిట్ట శివకృష్ణ,మాదాని సంపత్ కుమార్, తెజేశ్వర్, ఇమ్మడి ఈశ్వర్, సింగిరికొండ మనీష్, మంద విజయ్ రెడ్డి,కళ్లెం కృష్ణ,జోగేరందర్,నారెందర్ నాయక్,కళ్లెం తీరమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడా మైదానం క్లీనింగ్.చేయించిన సర్పంచ్ రావుల స్వప్న రమేష్



గట్టుపల్ ప్రభాత సూర్య డిసెంబర్28:గట్టుపల్ మండలంవెల్మకన్నె గ్రామం లో సంక్రాతి పండగ సందర్భంగా క్రీడాలు నిర్వహించేందుకు గట్టుప్పల్ రోడ్ కు.ఉన్న క్రీడా మైదానం గడ్డి మరియు చెట్లు ఉండడం తో నూతన సర్పంచ్ రావుల స్వప్న రమేష్ మైదానం క్లినింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గంగన బోయిన మహేష్ వార్డు నెంబర్లు టేకుమడ్ల శ్రీరాములు భీమనపల్లి అచ్చయ్య.చలమల యాదగిరి రెడ్డి. రావుల ఎల్లప్ప. భీమనపల్లిశంకర్ దెందే జంగయ్య. దోటి మల్లికార్జున్. వరుకుప్పల వెంకటేశం.భీమనపల్లి రాజు కంపే శ్రీశైలం. వల్లూరి మల్లేష్. దోటి లచ్చులు.గ్రామ ప్రజలు తదిపర్లు పాల్గొన్నారు.

# ఉల్లాస భరితంగా దివ్యాంగుల ఆటలు పోటీలు

## పట్టుదలతో ఏ అవరోధాన్నైనా అధిగమించవచ్చు.. జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత





**ఖమ్మం(సూర్య ప్రతినిది):** స్త్రీ శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల ఆటలు పోటీలు ఉత్సాహ భరితంగా జరిగాయి. ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన ఆటల పోటీలలో 250 మంది దివ్యంగులు పాల్గొన్నారు.వారిలో అందులు బదిరిలు మూగవారు పోలియో విభాగం మానసిక వికలాంగులు తదితర విభాగాల దివ్యంగులు ఉత్సాహంగా ఆటలు పోటీలలో పాల్గొన్నారు. రన్నింగ్ క్యారమ్స్ చెస్ జావలిన్ త్రో షార్ట్ పుట్ తదితర విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించారు.ఇక్కడ గెలుపొందిన అందరికీ బహుమతి ప్రధానం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చేయనున్నారు. అంతే కాకుండా ఇక్కడ అత్యంత ప్రతిభ కనబరిచిన దివ్యాంగ క్రీడాకారులను జనవరిలో జరిగే రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు కూడా వీరి పేర్లు మన జిల్లా నుంచి పంపమన్నారు.ఈ సందర్భంగా దివ్యాంగ సోదరులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగినది. ఇక్కడ జరిగిన ఏర్పాట్ల పట్ల దివ్యాంగ సోదరులు సంతోషం సంతృప్తి వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది బిందు ప్రసాద్ వేణుగోపాల్ సునీత రమేష్ చారి తదితర సిబ్బంది పాల్గొన్నారు.




## ఫిలిం ఛాంబర్ లో జరిగిన ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకున్న మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

**బాలానగర్, డిసెంబర్ 28 (తర్వాత సూర్య) :** తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అఫ్ కామర్స్ లో తెలంగాణ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఎలక్షన్స్ ఆదివారం నిర్వహించారు. ఈ ఎలక్షన్ లో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు, సినీ నిర్మాత మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.




## నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీసె సొసైటీ అధ్యక్షుడి గా పచ్చ తిరుపతయ్య



**ఖమ్మం (సూర్య ప్రతినిధి):** నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సర్వసభ్య సమావేశం నిన్న వాసవి భవన్ లో జరిగినది.నూతన అధ్యక్షులుగా పచ్చ తిరుపతయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ని ముందుకు తీసుకెళ్లి మరిన్ని క్యాంపులు వైద్య శిబిరాలు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తానని అన్నారు.సొసైటీని ముందు తీసుకెళ్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శిగా వెంకటరమణ గుప్తా కోశాధికారిగా దండా రవీంద్రబాబు ఎన్నుకున్నారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జిల్లా జగన్మోహన్ రావు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఏటుకూరు వెంకటరామారావు కొర్లకుంట నాగేశ్వరరావు పొన్నగని శ్రీనివాసరావు కనపర్తి కోటేశ్వరావు ఎల్లంపల్లి శ్రీనివాసరావు గణపతి వల్లం చెట్ల భాస్కరరావు గంజికుంట్ల వెంకన్న ఖాసిం భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు చల్లగా ఉండాలి: ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్28:** మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1 వ వార్డు హన్మంతాపూర్ గ్రామంలో ముత్యాలమ్మ తల్లి జాత ఉత్సవాల్లో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో పట్టణ ప్రజలు,అదేవిధంగా నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్,సత్యం గౌడ్ సూరారం నర్సింలు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్,తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ పాక హనుమంతుకు విప్లవ జోహార్లు

**గట్టుపల్, సూర్య డిసెంబర్ 28 :** సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ, 25న జరిగిన ఘటనపై తీవ్రంగా స్పందించింది. సీపీఐ (ఎంఎల్) మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఒడిశా రాష్ట్ర కార్యదర్శి పాక హనుమంతు అలియాస్ గణేష్ సహా నలుగురు ఎన్కౌంటర్‌లో మృతి చెందినట్లు ఒడిశా పోలీసులు ప్రకటించడాన్ని న్యూ డెమోక్రసీ పార్టీ బూటకపు ఎన్కౌంటర్‌గా అభివర్ణిస్తూ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా కామ్రేడ్ పాక హనుమంతుకు విప్లవ జోహార్లు అర్పించింది. 1981లో ఉద్యమంలోకి ప్రవేశించిన కామ్రేడ్ పాక హనుమంతు అంచలంచలుగా ఎదిగి కేంద్ర కమిటీ సభ్యుడిగా నిలిచారని పార్టీ నేతలు గుర్తు చేశారు. ఆదివాసీ ప్రజల మధ్య జీవిస్తూ, ఉద్యమంలో ఎదురైన ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, మొక్కవోని ధైర్యంతో జీవితాంతం ప్రజల కోసం, నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్య సాధన కోసం ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని తెలిపారు. కామ్రేడ్ త్యాగం వృథా కాదని, ప్రజాయుద్ధ పంథాకు ఆయన త్యాగమే మార్గదర్శకమని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కేంద్ర నాయకులు గడ్డం లక్ష్మణ్, కోమటిరెడ్డి అనంతరెడ్డి, మేక రామ్ రెడ్డి పేర్కొన్నారు. వారు కామ్రేడ్ అంత్యక్రియలకు హాజరై విప్లవ జోహార్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చండూరు డివిజన్ పార్టీ కమిటీ సభ్యులు పాల్గొని కామ్రేడ్ పాక హనుమంతుకు విప్లవ జోహార్లు అర్పించారు.

## స్నేహితుని కుటుంబనికి ఆర్థిక సహాయం



**గట్టుప్పల. ప్రభాత సూర్య డిసెంబర్28:** గట్టుపల్ గ్రామానికి చెందిన సింగం రవి ఇటీవల గుండెపోటుతో మరణించడం. జరిగింది. వారి కుటుంబాన్ని. పరామర్శించి చిన్ననాటి స్నేహితులు 120000 లక్ష ఇరవైవేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు, ఈ. కార్యక్రమంలో. స్నేహితులు పెదగాని ప్రసాద్ గౌడ్. గాజుల. అనిల్ ,జిల్లా. అమరేందర్,పున్న కిషోర్, పున్న శివ చేరుపెల్లి రాజు బోడిగే శేఖర్, వేణు. శ్రవణ్,. శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి కనకాభిషేకాన్ని దక్కించుకున్న మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్



**కూకట్ పల్లి, డిసెంబర్ 28 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోగల భరత్ నగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో 35 వ మండల పూజలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. పూజల్లో భాగంగా హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి కనకాభిషేకాన్ని మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ రూ. 4,05,000/- రూపాయలకు వేలం పాటలో వరుసగా మూడోసారి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా తుం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కృప కటక్షలతో మూడోసారి స్వామివారి కనకాభిషేకాన్ని దక్కించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.



# సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి...






జనవరి 4న లక్షలాది మందితో భారీ బహిరంగ సభ...
ఐక్య పోరాటాల సారధి సిఐటియు...
కార్మికులకు అండగా సిఐటియు జెండా ...
సిఐటియు జిల్లా కోశాధికారికే రాజయ్య ...

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 28 :** ఆదివారం పటాన్చెరు శ్రామిక భవన్లో సిఐటియు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కోశాధికారి కే.రాజయ్య హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో సిఐటియు అఖిలభారత మహాసభలు జరగనున్నాయని వీటిని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే జనవరి 4వ తేదీన లక్షలాది మందితో భారీ బహిరంగ సభ ఉంటుందని, ఈ బహిరంగ సభలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు దేశవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని ఆయన అన్నారు. పోరాటలతో పాటు కార్మికులందరిని ఐక్య%శీ% చేయడం సిఐటియుకే సాధ్యమవుతుందని, ఐక్య పోరాటాల సారధి సిఐటియు అని అన్నారు. దేశంలో పాలకుల విధానాలపై ఐక్య పోరాటలకు నాంది పలికింది సిఐటియు అని అన్నారు. కార్మికుల సమస్యలపై అవిశ్రాంత పోరాటాలు చేసి విజయాలు సాధిస్తున్న సంఘం సిఐటియు అని ఆయన అన్నారు. సిఐటియు ద్వారానే కార్మికులకు మేలు జరుగుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచుతున్న సంఘం సిఐటియు అని అన్నారు. కార్మికులకు ఉండగా సీఐటీయూ జెండా ఉంటుందని ఆయన అన్నారు. సంఘటిత రంగం, అసంఘటిత రంగం నుంచి మొదలు పెడితే అన్ని రకాల కార్మికుల సమస్యలపై పోరాడుతున్న సంఘం సిఐటియు అని అన్నారు. ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, లేబర్ కోడులు, ప్రజా సమస్యల మీద, ధరలు పెరుగుదల మీద, అవినీతి మీద, దేశమే ఎదుర్కొంటున్న అన్ని సమస్యల మీద కూడా సంఘీభా ఉద్యమాలు, అండగా నిలబడుతున్న సంఘం, పోరాడుతున్న సంఘం సిఐటియు అన్నారు. ఈ కార్యక్రమంలో శేషగిరి, త్రిమూర్తులు, జయకుమార్, చంద్ర కిరణ్ సింగ్, శ్రీనివాసు ,నారాయణ, రాజు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల దేవుడు పీజేఆర్ ..



మాదాపూర్ ప్రభాత సూర్య : పేదల గుండెల్లో దేవుడు గా నిలిచిన వ్యక్తి స్వర్గీయ కార్మిక నేత పి. జనార్ధన్ రెడ్డి అని మాదాపూర్ కు చెందిన నూకల ప్రేమ్ కుమార్ యాదవ్ అన్నారు. పి జే ఆర్ వర్ధంతి సందర్భంగా నూకల ప్రేమ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పిజెఆర్ గారి కి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీ లేబర్ అడ్డా వద్ద ఆయన వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిజెఆర్ మనమధ్య లేకపోయినప్పటికీ అయన చేసిన సేవలు మర్చిపోలేనివి అని అన్నారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి పి జే ఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు నూకల ప్రేమ్ కుమార్ యాదవ్, రాజన్ వల్లి , రామస్వామి, విజయ్, సర్దార్,సురేష్,ధనరాజ్, సంజయ్,పవన్,వెంకటేష్, చరణ్,రాజు,తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీజే ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ పై అవగాహన సదస్సు

**ఖమ్మం(సూర్య ప్రతినిధి):** ఖమ్మం నగరం 42వ డివిజన్ లోని రాతి దర్వాజా ప్రాంతం లో గల మోమీనాన్ మసీదు ఎదురుగా ఎంపిజే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్ఐఆర్ ( ప్రత్యేక ఓటరు సవరణ ) పై అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సుకు 42 వ డివిజన్ ప్రజలు హాజరై పలు ప్రశ్నలు వేసి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ప్రజలు అడిగిన ప్రశ్నలకు సదస్సు నిర్వాహకులు ఎంపీజే నాయకులు జవాబులు ఇచ్చారు. ఎస్ఐఆర్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసీమ్ కోశాధికారి యం డి హకీమ్ జిల్లా నాయకులు యండి గౌస్ జానీ ఇస్మాయిల్ రఫిక్ ఆలీమ్ అహమద్ శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## అలరించిన కూచిపూడి ప్రదర్శన....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్భంగా ఏర్పాటు చేసిన చేనేత ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకుంటున్నవి. కోట , ఝూమదని , తస్సార్, దాఖ, బనారసీ, కార్పెట్స్, జ్యూట్ బ్యాగ్స్, జ్యూట్ బొమ్మలు, , అలంకరణ వస్తువులు, గృహాలంకరణ వస్తువులు, బాంబు బుట్టలు, కుర్చీలు, బ్లూ పాఠరీ, టెర్రకోట ఉత్పత్తులు, డ్రెస్ మెటీరియల్స్, జ్యువలరీ, మరి ఎన్నో చేనేత హస్తకళా ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. శ్రీమతి దుర్గ మైత్రయి మరియు వారి శిష్య బృందం వీణ వాదన ఎంతగానో అలరించింది. ఢిల్లీ నుండి విచ్చేసిన కూచిపూడి నాట్య గురువులు శ్రీమతి సీతనాగ జ్యోతి మరియు శ్రీ నాగజ్యోతి శిష్య బృందం కూచిపూడి ప్రదర్శన ఎంతగానో అలరించింది. సౌత్ జోన్ కల్చరల్ స్ట్రే తంజావూర్ సంయుక్త నిర్వహణ లో శ్రీ శశాంక్ శంకర్ బృందం సంబల్పూరి నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. కళాకారులతో పటు సందర్శకులు కూడా డప్పు చప్పుళ్లకు నాట్యం చేసారు.

## ఒకే రోజు సెలవులో 40 వేల మంది టీచర్లు



హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు భారీగా సెలవులు పెట్టారు. ఒక్కరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా 40 వేలకు పైగా టీచర్లు క్యాజువల్ లీవ్ (సీఎల్) తీసుకున్నారు. అధికారిక లెక్కల ప్రకారం శనివారం 40,005 మంది సీఎల్ పెట్టారు. రాష్ట్రంలో 1.12 లక్షల టీచర్లున్నారు. వీరిలో 40 వేల మంది సెలవుపెట్టారంటే 33 శాతం మంది సెలవులో ఉన్నట్లు లెక్క. దీంతో చాలా మటుకు బడుల్లో పాఠాలు అటకెక్కాయి. జగిత్యాల జిల్లాలోని ఓ స్కూళ్లో ఆరుగురు టీచర్లకుగాను నలుగురు టీచర్లు సెలవు పెట్టగా, ఇద్దరు టీచర్లు మాత్రమే విధులకు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లాలో ఓ స్కూళ్లో 17 మందికి ఏడుగురు టీచర్లు విధులకు హాజరుకాలేదు. ఇదే పరిస్థితి చాలా బడుల్లో నెలకొన్నది. క్రిస్మస్, బాక్సింగ్‌డే సందర్భంగా గురు, శుక్రవారాల్లో సెలవులొచ్చాయి. శనివారం మాత్రమే పనిదినం కాగా, ఆదివారం సెలవు కావడంతో చాలా మంది టీచర్లు సెలవుపెట్టారు. ఇక సంవత్సరం ముగింపునకు చేరుకోవడం, సీఎల్‌లు ఉండటంతో వాటిని సద్వినియోగం చేసుకోవాలన్న ఆలోచనలో మరికొందరు టీచర్లు సెలవుల్లో వెళ్లారు. ఇక మరికొందరు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్స్ ఉండటంతో విధులకు గైర్హాజరైనట్లు విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి.



## భారాస అధినేత కేసీఆర్ ను కలిసిన చిర్రా రవీందర్ యాదవ్....

### ఈ సందర్భంగా కేసీఆర్ కి కృష్ణుడి ప్రతిమను అందజేత.....

శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : భారాస అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ను శేరిలింగంపల్లి యువనాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మార్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ కృష్ణుడి ప్రతిమను అందజేశారు. చిర్రా రవీందర్ యాదవ్ యోగ, క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరు బాగుందని సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ పై కేసీఆర్ ప్రశంసలు కురిపించారు. పార్టీ కోసం శ్రమిస్తున్న తీరు పై కితాబు ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో గట్టిగా పోరాడాలని సూచించారు. భవిష్యత్ లోనూ ఇలానే ముందుకు వెళ్లాలని చిర్రా రవీందర్ యాదవ్ కు కేసీఆర్ సూచించారని ఆయన తెలిపారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు మరోసారి కేసీఆర్ సీఎం కావాలని కోరుకుంటున్నారని వెల్లడించారు. రానున్న అన్ని ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గులాబీ జెండాను రెపరెపలాడిస్తామని చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లిలోని అన్నీ డివిజన్ లను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

## పిల్లి రామరాజు యాదవ్ పై దాడిని తీవ్రంగా ఖండించిన బేరి రామచంద్ర యాదవ్...



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : బిజెపి నుంచి నాగం వర్షిత్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో బిజెపి రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడిస్తామని బేరి రామచందర్ యాదవ్ హెచ్చరించారు.ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులతో కలసి నల్గొండలో బీసీలపై జరుగుతున్న దాడులను శ్రావణ్ యాదవ్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ నల్గొండలో జరిగిన బీసీ నాయకుల మీద దాడిని పిల్లి రామరాజు యాదవ్ పై జరిగిన సంఘటనను ఖండిస్తూ నాగం వర్షిత్ రెడ్డిని సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని భవిష్యత్తులో బీసీలపై దాడులు జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని తెలిపారు. నల్గొండలో యాదవులపై ఎల్లమ్మగూడెం. సోమరిగుడం.సూర్యాపేట వంటి ప్రాంతాలలో నిత్యం దాడులు జరుగుతున్నాయని ఈ దాడులను బీసీ సంఘాలు ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ యాదవ్, సందీప్ యాదవ్, లెనిన్ యాదవ్ ,శశాంక్ యాదవ్ ,క్రాంతి కుమార్, సంతోష్ కుమార్, సంపత్ కుమార్ యాదవ్ సంఘాల నాయకులు. బీసీ సంఘాల నాయకులు పాల్గొని తీవ్రంగా ఖండించారు.

## మేడారం జాతరకు పోటెత్తిన భక్తులు

ములుగు: మేడారం సమ్మక్క-సారక్క జాతరకు ఆదివారం భక్తులు పోటెత్తారు. సెలవుదినం కావడంతో అమ్మవార్లని దర్శించుకోవడానికి రాష్ట్రవ్యాప్తంగా భక్తులు తరలివచ్చారు. దీంతో జిల్లా యంత్రాంగం 200మంది పోలీసులతో ప్రత్యేక భద్రత ఏర్పాటు చేసింది. ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ స్వయంగా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. వాస్తవానికి సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల జాతర వచ్చే ఏడాది జనవరి 28న సారలమ్మ రాకతో ప్రారంభం అవుతుంది. 29న సమ్మక్క దేవత గద్దెలపైకి వస్తుంది. 30న భక్తులు మొక్కులు సమర్పించుకుంటారు. 31వతేదీన అమ్మవార్ల వనప్రవేశంతో జాతరముగు స్తుంది. సమ్మక్కసారలమ్మ జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా భావిస్తారు. జాతర సందర్భంలో కోట్ల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఈ సందర్భంగా ముందుగానే భక్తులు దర్శనం చేసుకుంటున్నారు. ఈ ఏడాది అమ్మవార్ల జాతరను ప్రభుత్వం అత్యంత వైభవంగా జరపాలని సంకల్పించింది. జాతర ఏర్పాట్లకోసం ఇప్పటికే ప్రత్యేక నిధులు మంజూరు చేసింది.



# పేద ప్రజల ఆపన్న హస్తం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు..

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.అనిల్ కుమార్ యాదవ్..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మసీద్ బండ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా "అనిల్ కుమార్ యాదవ్" పాల్గొని కాంగ్రెస్ పార్టీ జండా ఎగురవేసి, భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశం భానిసత్వం తో అల్లాడుతున్న సమయంలో దేశ ప్రజలకు అభ్యుదయ కిరణం లా ఉదయించిన జెండా కాంగ్రెస్ జెండా స్వాతంత్రం కోసం సకల జనులను ఏకతాటిపైకి తెచ్చి భానిస సంకెళ్ళ నుండి విముక్తి కలిగించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.వ్యాపారం ముసుగులో భారత దేశంలోకి ప్రవేశించి ప్రజల జీవితాలను అతలాకుతలం చేసిన చొరబాటుదారులకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఎగురవేసి ప్రజలకి స్వాతంత్రపు స్వేచ్ఛ వాయువుల ను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ సొంతం.60 ఏండ్ల పోరాటానికి ప్రతీక గా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడంలో తనదైన ముద్ర వేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తూ రేపటి తరానికి ఉచిత నాణ్యమైన సమానత్వంతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తూ దేశంలోనే ఆదర్శంగా రికార్డ్ స్థాయిలో పేదలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ.140 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ పై నమ్మకంతో పార్టీ



సిద్ధాంతాలను నమ్ముకుని ప్రజల కోసం పని చేస్తున్న ప్రతి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు, సానుభూతిపరులకు అండగా ఉంటానని.రానున్న ఎన్నికల్లో మన ప్రియతమ నాయకులు, భారత్ జోడో ప్రధమ యాత్రికుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో అక్కడ కేంద్రంలో ఇక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో రెండో సారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన, మహిళ, ఐ ఎన్ టీ యూ సి, అసంఘటిత కార్మికులు, నాయకులు, టీపీసీసీ కార్యదర్శి సామెల్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మార్పు దిశగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** సామాజిక సంక్షేమం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నిరంతర ప్రజాసేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సమాజంలో కీలక పాత్ర పోషిస్తూ తన అంకితభావాన్ని మరోసారి చాటింది.ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా 2026 సంవత్సర క్యాలెండర్ ను శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధికారికంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్ట్ నిరంతరం నిర్వహిస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, పల్లె నుంచి పట్టణ స్థాయి వరకు సామాజిక సేవలో ఆదర్శంగా నిలుస్తోందని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన యలమంచి ఉదయ్ కిరణ్ ట్రస్ట్ చేపడుతున్న విస్తృత సేవా కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా మియాపూర్ డివిజన్ పరిధిలో చలివేంద్రాల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, జియోమెట్రీ బాక్సుల పంపిణీ, వృద్ధాశ్రమాల్లో ఫలాల పంపిణీ, అనాథాశ్రమాల్లో అన్నదానం, ఉచిత వైద్య శిబిరాలు (మెగా మెడికల్ క్యాంపులు) ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, మందులు, డయాగ్నస్టిక్ సేవలు, ఉచిత కంటి పరీక్ష శిబిరాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మందుల పంపిణీ వంటి కార్యక్రమాలను వివరించారు.

అలాగే వికలాంగ పిల్లలకు సహాయ కార్యక్రమాలు, వికలాంగులకు ఆహారం,పుస్తకాల పంపిణీ, పేద కుటుంబాలకు బెడ్‌షీట్‌ల పంపిణీ, విద్యార్థులకు ఆర్థిక సహాయం, యువత క్రీడలకు ప్రోత్సాహం ఇచ్చేలా అవార్డులు, క్రీడా సామగ్రి పంపిణీ, మహిళా దినోత్సవ వేడుకలు, సామాజిక అవగాహన కోసం క్యాలెండర్



పంపిణీ, జిహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు మరియు ఫ్రంట్‌లైన్ సిబ్బందికి ఆహార పంపిణీ, వేసవి కాల ఉపశమన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజానికి అందిస్తున్న విశిష్ట సేవలకు గాను యలమంచి ఉదయ్ కిరణ్ కి సేవా రత్న నేషనల్ అవార్డు, సామాజిక సేవలో డాక్టరేట్, ప్రెస్ వింగ్స్ క్లబ్ అందించిన బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డు, డా. ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న పురస్కారం వంటి అనేక ప్రతిష్టాత్మక అవార్డులు లభించాయని ఈ సందర్భంగా తెలిపారు.సామాజిక సేవతో పాటు పార్టీ కార్యక్రమాల్లో కూడా ట్రస్ట్ సభ్యులు చురుకుగా పాల్గొంటున్నందుకు నాయకులు ప్రశంసలు వ్యక్తం చేస్తూ, సంస్థాగత నాయకత్వం మరియు సామాజిక బాధ్యతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న యలమంచి ఉదయ్ కిరణ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్, కే.వి. రావు, జాన్హవి, రాహుల్, సీతారాం, కృష్ణ, రమేష్, వంశీ, ప్రవీణ్, రత్నచారి, వినోద్, వినయ్, సాయి నిఖిల్, రాజేష్, శివ, ఢిల్లీ సాయి, సంజయ్, నందు, అంజి (టి.ఎన్. నగర్), వివేక్, గుండప్ప, గోపీ, ప్రసాద్, రాజు, రాంచందర్, గురువు, దేవేందర్, నాని, దినేష్ గౌడ్, కార్తిక్, కేశవ రావు, మూర్తి , శ్రీకాంత్, సరార్, నరేష్, స్వామి, అనిల్, భాస్కర్, నాయుడు, సత్య, పండు, విశాల్, సాయి, వాసు, శంకర్, సుబ్బారాయుడు, గోపీనాథ్, సుబ్బారెడ్డి, రత్నాకర్, వెంకటేశ్వర రావు, వీరభద్ర రావు, వెంకట్ నాయుడు, నవీన్, బాల మురళి, శ్రీనివాస్, చిరంజీవి, సతీష్, సుబ్బు, ధర్మ, శ్రీకాంత్ రెడ్డి, ప్రణీత్, శ్రీకాంత్ కొమ్మినేని, రవి, హనుమంత్, గీత, రామ, కోటేశ్వరరావు, శివాజీ, బుచ్చిబాబు, వంశీ కృష్ణ, సర్దార్, హరి, అరవింద్, విజయ్ మియాపూర్ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# డాక్యుమెంట్లు దొంగిలించి... పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న ఇమంది రవి!

**ఐ-బొమ్మ నిర్వాహకుడి కేసులో కీలక పరిణామం**

**మరొకరి పేరుతో ఫేక్ పాన్ కార్డు, లైసెన్స్ సృష్టి**

**రూమ్‌మేట్ అంటూ ఇమంది రవి చెప్పింది అబద్ధమని నిర్ధారణ**

**తనకు రవితో సంబంధం లేదన్న అసలు ప్రహ్లాద్ వెల్లేల**

**రేపటితో ముగియనున్న ఇమంది రవి పోలీస్ కస్టడీ**

తెలుగు సినీ పరిశ్రమను కుదిపేసిన పైరసీ వెబ్‌సైట్ ఐ-బొమ్మ కేసులో మరో కీలక పరిణామం



చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఇమంది రవి, మరొక వ్యక్తి పేరుతో నకిలీ గుర్తింపు కార్డులు సృష్టించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ప్రహ్లాద్ వెల్లేల అనే వ్యక్తి పేరుతో రవి ఫేక్ పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తయారుచేసుకుని వినియోగించినట్లు తేలింది. విచారణ సమయంలో ప్రహ్లాద్ తన రూమ్‌మేట్ అని రవి పోలీసులకు చెప్పాడు. దీంతో అనుమానం వచ్చిన అధికారులు, బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న ప్రహ్లాద్ వెల్లేలను హైదరాబాద్‌కు పిలిపించారు. కస్టడీలో ఉన్న రవిని ఎదురుగా ఉంచి ప్రహ్లాద్‌ను విచారించగా అసలు విషయం బయటపడింది. "నాకు ఇమంది రవి ఎవరో తెలియదు. నా పేరు మీద పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నాడని తెలిసి షాక్‌కు గురయ్యాను" అని ప్రహ్లాద్ పోలీసులకు స్పష్టం చేశాడు. దీంతో రవి చెప్పిన రూమ్‌మేట్ కథ కట్టుకథ అని తేలిపోయింది. ప్రహ్లాద్‌కు సంబంధించిన డాక్యుమెంట్లను రవి దొంగిలించి, వాటి ఆధారంగా నకిలీ గుర్తింపు కార్డులు సృష్టించి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. నవంబర్ 2025లో మొదలైన ఈ కేసు విచారణలో, ఐ-బొమ్మ వెబ్‌సైట్‌ను రవి ఒక్కడే నిర్వహించినట్లు పోలీసులు ఇప్పటికే నిర్ధారించారు. కాగా, రేపటితో (డిసెంబర్ 29) ఇమంది రవి పోలీసు కస్టడీ ముగియనుంది.

## ప్రజా ప్రతినిధులకు పట్టదు...

# అధికారుల నిర్లక్ష్యంతో సమస్యల వలయంలో ప్రజానీకం






### బస్తీల్లో పొంగిపొర్లే డ్రైనేజీలు

**ట్రాఫికర్ పట్టదు, చాలాన్ల పైనే మామకారం చూపుతున్న పోలీసులు.**

**యు టర్నుల మూసివేతతో వాహదారులకు తప్పని తప్పులు**

**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** ఎమ్మెల్యే ఇలాక.. అసాంఘిక శక్తులకు అడ్డ సామాజిక కార్యకర్త శేరి రాంరెడ్డి ఆరోపణ అయినప్పటికి రాజేంద్రనగర్ పాలక పక్షం, పక్షంలో కొనసాగుతున్న ప్రజా ప్రతినిధులకు ప్రజా సమస్యలు పట్టడడం లేదన్న విమర్శలు తారాస్థాయికి చేరుతున్నాయి. స్థానికంగానే నివాసం ఉండే ఆయా ప్రజా ప్రతినిధులు తమ కళ్ల ఎదుటే సమస్యలు తాండవిస్తున్నా పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నది రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మెజారిటీ ప్రజ అభిప్రాయం. పేరుకుపోతున్న చెత్త కుప్పలు గాడి తప్పిన పారిశధ్య నిర్వాహణ పై సంబంధిత అధికారులు పెట్టకపోవడం రోజురోజుకు ఆ సమస్య చేస్తుందని చెప్పాల్సిందే. ప్రజలు చెల్లించే పన్నులతో విధులు నిర్వహించే అధికార ఘనం మంత్రులు, ప్రజా ప్రతినిధుల సేవ కోసం కేటాయిస్తున్న డ్యూటీ-ల బాధ్యతాయుతమైనవే మిగత సమయల్లో ప్రజా సమస్యపరిష్కదారం దిశగా కొనసాగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**పొంగిపొర్లే డ్రైనేజీలు:** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో చాలా ప్రాంతాల్లో నిత్యం మురుగు నీరు రోడ్ల పై పొంగిపొర్లతూనే ఉంటుంది. కానీ అదికారులు ఆ సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు చేపడుతారు. ప్రజా ప్రతినిధుల అధికారులచే ఆ సమస్యల పరిష్కరించే విధంగా తమ కర్తవ్యభాధ్యత ను అనుసరించడం జగమెరిగిన సత్యం. ఫలితంగా ప్రధాన రహదారుల పై ఏదుగా మురుగు పారుతూనే ఉంటుంది. అదే మార్గం గుండా పాక, విపక్ష ప్రజా ప్రజా ప్రతినిధిలు నిత్యం రాకపోకలు సాగిస్తునే ఉంటారు. కానీ, ప్రజల తమను ఎన్నుకున్నది వారి సమస్యలు సరిష్కరించి. కావలసిని మౌలిక సదుపాయా అభివృద్ధికి అన్న అంశానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం పెద్ద సమస్యగా మారుతుందని స్థానికులు ద్వారా తెలుస్తుంది. ట్రాఫిక్ పట్టడు, చాలాన్ల పైనే మమకారం ఇక ట్రాఫిక్ పోలీసులు విధి నిర్వాహణ పై ప్రజల్లో సరత్వ పెద్ద ఎత్తున అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గ్రాఫిక్ సిగ్నల్ కూడళ్లలోనే వాహన తనిఖీ చేస్తూ సిగ్నల్ వ్యవస్థ వాహనదారులకు సజావుగా ఉండే కాకుండా నిరోధిస్తున్నారని హువురు తెలిపారు. ఉదాహారణకు ఆరాంఘర్ కూడలి హైదరాబాద్ బెంగుళూరు జాతీయ రహదారి పై గ్రేర్ మహానగరానికి దక్షిణ ముఖద్వారం. కానీ అక్కడ పాద చారు-5 రోడ్డు గాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టకోవలసి వస్తుంది. ఆరాఘంర్ కూడలి హైదరాబాద్ మహానగరం నుండి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎక్స్ ప్రెస్వే, ఇటు మెహదీపట్నం నుంచి వచ్చే పివి నరసింహారావు ఎక్స్ ప్రెస్ వే. ఎగ్జినగర్ మీదుగా వచ్చే ఇన్న రింగ్ రోడ్డుతోపాటు బెంగుళూరు నుంచి నగరానికి చేర్చే మార్గాల్లో అతి ముఖ్యమైన కూడలి. ఇక్కడ కనీసం పాక్ లు, పాత బ్రిడ్జి లు కూడా అందుబాలతో లేవు. దానికి తోడు రోడ్ అండర్ పాస్, రైల్వే అండర్ పాస్ రైల్వే అందర్పిస్ విస్తరణకు నోచుకోడు. కూడలిలో పాదచారుల జోన్ అభివృద్ధి చేయరు. నిత్యం ఉద్యోగు-6 ఎక్కువగా రాకపోకల సాగించేందుకు అనువుగా ఆరాంఘర్ కూడలి న-లవైపు రహదారుల ఈ మార్గాల గుండానే ప్రయాణించాలని ఉద్యోగులు, కార్మికులు, వాహనవారు-ఉండవు. ఎందుకంటే నిత్యం విఐపి, వివిఐపి రహదారి భద్రతకే వారు అధిక రైజింగ్ దిశగా ప్రభుత్వం పునామా-ల వేస్తుంటే స్థానికంగా సమస్య జరిత అర్ధమవుతుంది. పాడవారు కోసం ఫుట్ ఇన్నరోడ్డు పైనే ఉన్నాయి. వేగదిమంది ప్రయాణీకులు, ఐటి, ఫార్మ అనుకూ- మైనవి. దాంతో ఎక్కువ శాతం ఎంచుకుంటారు. కానీ ఇక్కడ ట్రాఫిక్ పోలీసుల నియంత్రణ పెద్దగా ప్రాధాన్యత ఇస్తున్నారన్న ఆరోపనలు ఉన్నాయి. తెలంగాణ నంబర్ ప్రభుత్వ పరువు తీసే మారుతుండనే చెప్పకనే పరిస్థితిని పరిశీలిస్తే యు టర్నుల మూసివేతతో వాహదారులకు తప్పని తప్పలు సర్కిల్ పరిధిలోని ఇన్నర్రింగ్ రోడ్డుతో మైహర్న్వేపల్లి నుంచి మొదలకుని అత్తాపూర్ వరకు ఉన్న ఇన్నర్ రింగ్ రోడ్డు ఇరు వైపుల వండలాది కాలనీ, బస్తీలు ఉన్నాయి. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణ సమయంలో ఆయా బస్తీ ప్రజ, వాహనా-రాకపోకలకు అనుగుణంగా యుటర్నులు ఏర్పాటు చేశారు. కానీ, ఇటీవల కొంత కాలంగా ట్రాఫిక్ నియంత్రణ పేరుతో అధికారులు దాదాపు యుటర్ను-మూసివేశారు. ట్రాఫిక్ సిగ్నల్ఎన్ని చోట్ల కూడా యుటర్ను-లు మూసి వేయడం ఎంతవరకు సబబో సంబంధిత అధికారు కే తెలియాలి. లేదా గతంలో ప్రజల వాహన వ్యవస్థ రాకపోకలకు అనుగుణంగా ట్రాఫిక్ సిగ్నల్ఏర్పాటు చేసిన అధికారులు అనాగోచిత చర్యగా ప్రస్తుత అధికారులు భావిస్తున్నారా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పదు సంఖ్యతో బస్తీలు, కాలనీ ప్రజలు సంబంధిత అధికారులకు యుటర్నులు మూసి వేయడం వల్ల పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ విజ్ఞప్తులు చేసిన బుట్టదాఖలు చేస్తున్న అధికారుల వైనం మారాలని ప్రజలల కోరుతున్నారు. ఉదాహారణకు అత్తాపూర్ గోల్డెన్ ప్యాషన్ వద్ద ఉన్న ట్రాఫిక్ సిగ్నల్లగతంలో మూసి వేశారు. అక్కడి నుంచి అత్తాపూర్, రాంబాగ్, కిషన్ బాగ్, మారుతీ నగర్, నందిముస్తాయిగూడ ఇలా పదుల సంఖ్యలో బస్తీలు, కాలనీలకు వెళ్లే వాహనవారు లు ఈశ్వర్ దియేటర్ సమీపంలో యుటర్ను తీసుకుని వెళ్లాలి. కానీ, అక్కడ గోల్డెన్ ప్యాటీస్ హెూల వద్ద ఫ్రీ లెఫ్ట్ పుట్టిన సరిపడా రోడ్డు విస్తరణతో లేకపోవడం ముర్గా మాత దేవా యం, కొడంద రామాయాకు రాంబాగ్ ని చారిత్రాత్మక చిన్న అనంతగిరి శివాలయం. సమస్యగా మారింది. అలాగే వెళ్లి హైదర్ గూడ పరిధిలోని అనేక క్యానీ ప్రజలు నిత్యం వద్ద యుటర్ను మూస్ వేసిన అధికారులు, ప్రత్యమ్నయంగా సతమతం కావసిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఇక సాయిబాబానగర్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు వద్ద ఉన్న యుటర్నును అందుబాలలో ఉంచారు.

రోడ్డు డివైదర్ అభివృద్ధిలో తీసుకోకపోగా, వారు ఇచ్చిన కానీ, మార్కండేయనగర్, కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, బాబుల రెడ్డినగర్ వద్ద ఉన్న మూడు యుటర్నులను భాగంగా మూసి వేశారు. ఆయా యూటర్నులు మూసి వేసే సమయంలో అధికారు-5 స్థానిక ప్రజ అభిప్రాయ సేకరణ వినతులు పట్టించుకోలేదు. ఫలితంగా బాబు రెడ్డినగర్, మార్కండేయనగర్. నగర్. బృంధావన్ కాలనీ, రామక్రిష్ణ హగ్స్ ప్రగతి కాలనీలోని కొంత భాగం ప్రజలు నగరానికి వెళ్లాంటే ముర్గానగర్ ట్రాపిక్ కూడలి వరకు వెళ్లి తిరిగి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. దాంతో మర్గానగర్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద అటు కాటేదాన్ వెళ్లి, ఇటూ ఆరాంఘర్ వైపు యూటర్ను తీసుకునే వాహనదారులు అధిక సమయం వేయి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీని పై ట్రాఫిక్ ఉన్నతాధికారులు స్పందించి తక్షణ కనీసం ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద అయినా తిరిగి యూటర్ను అందుబాటులోకి తీకురావాలని ప్రజల కోరుతున్నారు. ఎమ్మెల్యే ఇలాక.. అసాంఘిక శక్తుల అడ్డగా మారింది సామాజిక కార్యకర్త శేరి రాంరెడ్డి ఆరోపణ కాటేదాన్ పారిశ్రామిక వాడలో కార్మికుల కష్టాలను స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని సామాజిక కార్యకర్త శేరి రాంరెడ్డి ధ్వజమెత్తారు. స్థానిక ఎమ్మెల్యే ఇగాక అసాంఘిక శక్తులకు అడ్డగా మారిండని ఆయన ఆరోపించారు. చీకటి పడితే కార్మికు ఎదుర్కొంటున్న సమస్యలు ఇక్కడి నాయకులు ఎందుకు పట్టించుకోరని ఆయన ప్రశ్నించారు. ప్రజల తాము ఎన్నుకున్న నాయకులను ప్రశ్నించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎసి కార్లతో తిరిగే ప్రజల ప్రతినిధులు రోడ్ల పై మురుగు పారుతున్న, పారిశుధ్యం పడకేసిన అధికారులను ఎందుకు ని చీయరని ఆయన అన్నారు. ఇక ట్రాఫిక్ పోలీసులు, బ్లూకోట్స్ సిబ్బంది ఆగడాలు మితిమీరి పోతున్నాయని, ప్రజలకు సేవలందించాల్సిన ఆయా శాఖ సిబ్బంది అడ్డగోల వసూళ్లకు మాత్రమే ప్రభుత్వం వారికి కల్పించిన ద్విచక్రవాహనాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. ఆరాంఘర్ పాదచారులకు అనుగుణంగా ఫుట్ పాత్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను తక్షణం మంజూరు చేసి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఆరాంఘర్ ట్రాఫిక్ సిగ్నల్ వద్దనే వాహన తనిఖీ-పేరుతో ట్రాఫిక్ పోలీసులు రాపోకకు అంతరాయం కలిగించడం సబబు కాదని ఆయన గుర్తు చేశారు. వారి విధి నిర్వాహణలో భాగంగా తనిఖీ - చేపట్టవచ్చని, కానీ, సరిగ్గా సిగ్నల్ వద్ద కాకుండా కొంత దూరంలో చేపడితే ఇబ్బందులు తలెత్తవని కోరారు. ప్రభుత్వం వృద్ధుల కోసం 5 నుంచి 10 లక్ష వైద్య భీమా సౌకర్యం కల్పించాన ని, పదవతరగతి వరకు ఉచిత విద్య అందిస్తే సరిపోతుండన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. అలాగే బ్రిడ్జి కింద గ్రీనరీ-5 వేస్ట్ అని, రహదారుగా పై నిర్మిస్తున్న బ్రిడ్జి కింద గ్రీవరీ కోసం కోట్లు ఖర్చు చేస్తున్నారని. కొన్నిచోట్ల నిర్వాహలు లేక గ్రీనరీకాస్తా ఎడారిగా మారుతుండన్నారు. బ్రిడ్జిల కింది భాగంలో అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.



# పాక హనుమంతు మృతి: ప్రజాస్వామ్యం-హింస మధ్య నిలిచిన ప్రశ్నలు

చందూరు ప్రభాతసూర్య 28 : మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, నల్గొండ జిల్లా పుల్లెంల గ్రామానికి చెందిన పాక హనుమంతు (ఎలియాస్ గణేష్) ఎన్కౌంటర్లో మృతి చెందడం రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ, మేధావి వర్గాల్లో చర్చకు దారితీసింది. గొల్ల-కురుమ కుటుంబంలో జన్మించిన పాక హనుమంతు, గొర్రెల కాపరిగా జీవితం ప్రారంభించి మావోయిస్టు పార్టీలో అగ్రనాయకుడిగా ఎదగడం విశేషంగా చెప్పబడుతోంది. పాక హనుమంతు జన్మించిన పాక ఇప్పటికీ శిథిలావస్థలోనే ఉండగా, ఒకప్పుడు ఆయనపై "వందల కోట్ల ఆస్తుల అధిపతి" అన్న ఆరోపణలు వినిపించినప్పటికీ, వాస్తవానికి ఆయన కుటుంబం ఇప్పటికీ పేదరికంలోనే ఉందని స్థానికులు చెబుతున్నారు. గతంలో కూడా ఒకసారి ఎన్కౌంటర్లో మృతి చెందినట్లు వార్తలు రావడంతో, అప్పట్లో ఆయన సోదరులను పలువురు కలిసిన సంఘటనలు ఉన్నాయి. మావోయిస్టు పార్టీలో సిద్ధాంతపరమైన అంశాలను సులభమైన భాషలో వివరించే నాయకుడిగా పాక హనుమంతుకు పేరు ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా ఆదివాసీ, అట్టడుగు వర్గాల సమస్యలపై ఆయనకు ప్రత్యేక ఆసక్తి ఉండేదని చెబుతున్నారు. ఈసారి ఆయన మృతి వార్త వెలువడిన వెంటనే జిల్లాలోని కమ్యూనిస్టు పార్టీలతో పాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులు స్పందించారు. గతంలో ఇలాంటి సందర్భాల్లో అంత్యక్రియలకు హాజరైన నాయకులపై కేసులు నమోదు చేసిన ఉదంతాలను గుర్తు చేస్తూ, ఈసారి ఎంతమంది బహిరంగంగా ముందుకు వస్తారన్నది ప్రశ్నగా మారింది. మావోయిస్టు రహిత భారతదేశం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో, వరుస ఎన్కౌంటర్లపై మానవ హక్కుల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. "న్యూట్రలైజేషన్" పేరిట జరుగుతున్న చర్యలు నిజంగా చట్టబద్ధమా? లేక హత్యలకే మరో పేరు మాత్రమేనా? అన్న ప్రశ్నలు మళ్లీ తెరపైకి వచ్చాయి. ప్రపంచంలోనే



అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని చెప్పుకునే భారత్లో, ఆయుధాలు వదిలేందుకు సిద్ధమని ప్రకటించిన సందర్భాల్లో కూడా సంభాషణకు అవకాశం కల్పించకపోవడం సరైందా? అన్న చర్చ బలపడుతోంది. శాంతి, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే పాలకులు, ఆచరణలో మాత్రం హింసనే మార్గంగా ఎంచుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

మావోయిస్టు రాజకీయాలపై విభేదాలు ఉన్నవారే అయినా, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం ఎన్కౌంటర్లపై ప్రశ్నలు లేవనెత్తాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పాక హనుమంతు మృతి, ఒక వ్యక్తి అంత్యమే కాకుండా, దేశంలో కొనసాగుతున్న హింస%-%ప్రజాస్వామ్య మధ్య సంఘర్షణకు ప్రతీకగా మారిందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

- పాక హనుమంతు
- ఒక వ్యక్తి కాదు %-% ఒక కాలపు సంక్లిష్ట రాజకీయ చరిత్ర.
- కామ్రేడ్ నీకు విప్లవ జోహార్లు
- లిమావోయిస్టు నేత పాక హనుమంతు అంతిమయాత్ర
- శోకసంద్రంగా మారిన పుల్లెంల గడ్డలిలి
- ఎర్ర జెండాలతో ఎరుపెక్కిన పుల్లేంల గడ్డ
- భారీ బందోబస్తు మధ్య అంతిమయాత్ర



- కన్నీటి వీడ్కోలు పలికిన కుటుంబ సభ్యులు
- భావోద్వేగానికి లోనైన గ్రామస్తులు

**నిశ్శబ్దంగా మారిన గ్రామ వీధులు**

- వివాదాస్పద జీవితం విషాదాంతం
- నక్సలిజం వైపు మలుపు తిరిగిన జీవితం
- కంధమాల్ ఎన్కౌంటర్ నేపథ్యం
- భద్రతా దళాల నిఘా కొనసాగింపు
- అంత్యక్రియల అనంతరం మౌన వాతావరణం
- ఒక వ్యక్తి%ౌ% అనేక భావోద్వేగాలు
- సిద్ధాంతాలు పక్కన%ౌ% మిగిలింది విషాదమే
- మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గడ్డపై జన్మించిన పాక్ హనుమంతు అలియాస్ గణేష్ అంతిమయాత్ర ఆయన స్వగ్రామంలో హృదయ విదారకంగా జరిగింది. ఒడిశా రాష్ట్రం కంధమాల్ జిల్లా అటవీ ప్రాంతంలో ఇటీవల జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందిన ఆయన భౌతికకాయాన్ని స్వగ్రామానికి తీసుకురాగానే గ్రామమంతా శోకసంద్రంగా మారింది.
- గ్రామ వీధులన్నీ నిశ్శబ్దంగా మారగా, ఎక్కడ చూసినా విషాద ఛాయలే కనిపించాయి. ఒకప్పుడు ఆడుకున్న నేల, తిరిగిన బాటలు, మాట్లాడిన మనుషుల మధ్యే పాక హనుమంతు అంతిమ ప్రయాణం సాగడం గ్రామస్తులను కన్నీళ్లపాలు చేసింది.



భారీ బందోబస్తు మధ్య అంతిమయాత్ర

పాక హనుమంతు మావోయిస్టు ఉద్యమంలో కీలక నేత కావడంతో, అంతిమయాత్ర సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామ ప్రవేశ ద్వారాల వద్ద భద్రతా సిబ్బంది పహారా కాసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పర్యవేక్షించారు.

- భద్రతా దళాల నిఘా మధ్యే భౌతికకాయాన్ని గ్రామంలోకి తీసుకువచ్చి, సంప్రదాయ పద్ధతుల్లో అంత్యక్రియలు నిర్వహించారు.
- కన్నీటి వీడ్కోలు పలికిన కుటుంబ సభ్యులు
- పాక హనుమంతు మృతి వార్తతో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. సోదరులు సోదరిమణులు ఆయన భౌతికకాయాన్ని చూసి కన్నీరుమున్నీరయ్యారు.
- "ఏ దారిలో నడిచాడన్నది వేరే విషయం%ౌ% కానీ ఆయన మా బిడ్డ" అంటూ గ్రామస్తులు చేసిన ఆవేదన అందరి హృదయాలను కదిలించింది.
- బంధుమిత్రులు, గ్రామ పెద్దలు కుటుంబాన్ని ఓదార్చుతూ, ఈ విషాదాన్ని భరించే శక్తిని ఇవ్వాలని ప్రార్థించారు.
- గ్రామస్తుల భావోద్వేగం

పాక హనుమంతు జీవితం వివాదాస్పదమైనదైనా, ఆయన గ్రామానికి చెందిన వ్యక్తిగా చాలామంది గుర్తుచేసుకున్నారు.

"చిన్నప్పటి హనుమంతు వేరే%ౌ% కాలక్రమంలో జీవితం వేరే దారి పట్టింది" అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

అంతిమయాత్రలో పాల్గొన్న పలువురు నాయకులు వివిధ గ్రామాల ప్రజలు గ్రామస్తులు, ఒక మనిషి జీవితం ఎలా మలుపులు తిరుగుతుందో పాక హనుమంతు కథ చెబుతోందని వ్యాఖ్యానించారు.

నక్సలిజం వైపు అడుగులు%ౌ% వివాదాస్పద ప్రయాణం పుల్లెంల గ్రామానికి చెందిన పాక హనుమంతు యువకుడిగా ఉన్నప్పుడే మావోయిస్టు ఉద్యమం వైపు ఆకర్షితుడయ్యాడు. క్రమంగా పార్టీలో ఎదిగి, కేంద్ర కమిటీ సభ్యుడిగా కీలక బాధ్యతలు నిర్వహించినట్టు భద్రతా వర్గాలు చెబుతున్నాయి.

అయితే ఈ ప్రయాణం చివరికి ఆయన ప్రాణాలను తీసుకెళ్లిందని పలువురు అభిప్రాయపడ్డారు.

"ఆయన ఎంచుకున్న మార్గం ఏదైనా, చివరికి మిగిలింది కన్నీళ్లే" అని గ్రామ పెద్దలు వ్యాఖ్యానించారు.

ఎన్కౌంటర్ నేపథ్యం

ఒడిశా రాష్ట్రం కంధమాల్ జిల్లా అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు %-% మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో పాక హనుమంతు సహా పలువురు మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

నిశ్శబ్దంగా మారిన స్వగ్రామందఅంత్యక్రియలు పూర్తయ్యాక గ్రామమంతా నిశ్శబ్దంలో మునిగిపోయింది.

ఒక వ్యక్తి జీవితం ముగిసిన వేళ, రాజకీయాలు, సిద్ధాంతాలు పక్కనపడి%ౌ% మిగిలింది మాత్రం విషాదమే.

పాక్ హనుమంతు అంతిమయాత్రతో మునుగోడు పుల్లెంల గ్రామం గడ్డ మరోసారి కన్నీళ్ల సాక్షిగా నిలిచింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.